


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 | సంచిక : 131 | పేజీలు : 8+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | మంగళవారం 14 జనవరి 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda

# ఇందిరమ్మ మోడల్ హౌస్ రెడీ

## నెలరోజుల్లో నిర్మాణం పూర్తి

- ఇందిరమ్మ ఇల్లు మోడల్.. హాల్, బెడ్ రూం, కిచెన్, హాల్, ముందు వరండా..అటాచ్డ్ బాత్రూం..
- 400 చదరపు అడుగుల గృహం
- ప్రారంభించిన గృహనిర్మాణ మంత్రి పొంగులేటి
- 4 ఏండ్లలో 20 లక్షల ఇండ్లు కట్టడమే లక్ష్యమని వెల్లడి
- పేదోళ్లయితే చాలు ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తం
- కులం, మతం చూసి సంక్షేమ పథకాలు ఇవ్వబోమన్న మంత్రి



**హైదరాబాద్ పెన్ పవర్:**ఇందిరమ్మ మోడల్ హౌస్ సిద్ధమైంది. డిసెంబర్ 13న రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి ఖమ్మం జిల్లా కూసుమంచి ఈ మోడల్ హౌస్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ. 5 లక్షల వ్యయంతో దీని నిర్మాణం పూర్తి చేశారు. హాల్, కిచెన్, అటాచ్డ్ బాత్‌రూంతో బెడ్ రూంను నిర్మించారు. ఇంటి లోప లి గదు లు, ముందు వరండాలో టైల్స్ వేశారు. డాబా మెట్ల కింద టాయిలెట్‌ను నిర్మించారు. ఇంట్లో విద్యుత్ సౌకర్యాన్ని కల్పించి ఫ్యాన్లు సైతం ఏర్పాటు చేశారు.

ఇంటికి రంగులు, ఇతరత్రా వసతులు కూడా కల్పించారు. ఈ మోడల్ హౌస్ కేవలం నెల రోజుల వ్యవధిలో పూర్తయింది. దీనిని ఇవాళ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లను పేదలకే అందిస్తామని, కులం, మతం, పార్టీ అనే తేడా లేకుండా అర్హులందరికీ అందించేందుకు ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏందో ప్రతి తెలంగాణ బిడ్డకు తెలుసని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్రాన్ని ఆనాడు పెద్దలు ఎలా కొల్లగొట్టారో తెలుసని అన్నారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని చెప్పారు.

మొదటి విడతగా మొదటి సంవత్సరంలోనే నాలుగున్నర లక్షల ఇల్లు రాష్ట్రవ్యాప్తంగా నిర్మించాలని ఒక దృఢ సంకల్పంతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి తక్కువలో తక్కువ 3500 ఇండ్లు ఇస్తామని చెప్పారు. జనవరి 26 నుంచి పేదలు మెచ్చే మరో నాలుగు సంక్షేమ హామీలు అమలు కాబోతున్నాయని తెలిపారు.

రాబోయే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇల్లు కట్టాలని చిత్తశుద్ధితో ఉన్నట్లు చెప్పారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వము చేయని విధంగా భరోసా కార్యక్రమం ద్వారా ప్రతి పేద కుటుంబానికి ప్రతి సంవత్సరం పన్నెండు వేల రూపాయలు ఇచ్చే కార్యక్రమాన్ని రెండు విడుతలుగా శ్రీకారం చుట్టబోతున్నమన్నారు. అనంతరం కూసుమంచి మండలంలోని దుబ్బ తండాలో ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్, ఖమ్మం ఆర్డీఓ, హౌసింగ్ ఈ ఈ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జపాన్ లో భారీ భూకంపం

### సునామీ వార్నింగ్



**హైదరాబాద్ పెన్ పవర్::**జపాన్‌లో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్ పై 6.9 తీవ్రత నమోదు అయింది. భూకంపం ధాటికి నైరుతి జపాన్‌లోని క్యూషూ, కొచచి ప్రిఫెక్చర్ ప్రాంతం వణికి పోయింది. రోడ్లపై పెద్దపెద్ద పగుళ్లు ఏర్పడ్డాయి. భయంతో ప్రజలు పరుగులు పెట్టారు. మరోవైపు సునామీ వచ్చే ప్రమాదం ఉందని జపాన్ వాతావరణ శాఖ హెచ్చ రించింది.

వివరాలు 2లో..

## జనవరి 26 నుంచి తెలంగాణలో 4 కొత్త పథకాలు అమలు




**హైదరాబాద్ పెన్ పవర్:** 2025, జనవరి 26వ తేదీ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి 4 కొత్త పథకాలను ప్రారంభించబోతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ నాలుగు పథకాల అమలు

వివరాలు 2లో..

## వైఎస్ బతికి ఉన్నా తెలంగాణ వచ్చేది

### కిరణ్‌కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు




- రాష్ట్ర విభజనపై 2009లోనే నిర్ణయం
- తెలంగాణకు అనుకూలమంటూ అసెంబ్లీలో తీర్మానం పెట్టుమన్నది ఆయనే
- ఈ బిల్లు పెడితే ఎన్నికలో ఓడిపోతామని చెప్పాను
- తర్వాత ప్రణభ్ ముఖర్జీతో మాట్లాడి 'మేము తెలంగాణకు వ్యతిరేకం కాదు' అని మార్పించారు
- దురదృష్ట వశాత్తూ ఈ రాష్ట్రం విడిపోయింది
- మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్ పెన్ పవర్:**దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి జీవించి ఉన్నా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యేదని ఉమ్మడి రాష్ట్రానికి చివరి ముఖ్యమంత్రిగా పనిచేసిన కిరణ్ కుమార్ రెడ్డి చెప్పారు. ఆయన విజయవాడలో జరిగిన ఓ కార్యక్రమంలో ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఏర్పాటుపై కాంగ్రెస్ పార్టీ 2009లోనే నిర్ణయం తీసుకుందని అన్నారు. 2009 ఎన్నికలకు ముందు తాను

వివరాలు 2లో..

## రాబోయేది బీసీ రాజ్యమే

- ప్రమోషన్లలో రిజర్వేషన్లు లేకపోవడం వల్ల బీసీ ఉద్యోగులు నష్టపోతున్నారని వ్యాఖ్య
- రాజ్యాంగాన్ని సవరించి బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్
- దేశంలో బీసీ ఉద్యమం బలంగా ఉందన్న ఆర్. కృష్ణయ్య



**హైదరాబాద్ పెన్ పవర్:** రాబోయేది బీసీ రాజ్యమేనని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య అన్నారు. బీసీ లెక్చరర్లు, బీసీ మేధావులు బలమైన ఉద్యమాన్ని చేపట్టాల న్నారు. ఈరోజు కాచిగూడలో తెలంగాణ బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ నూతన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...

వివరాలు 2లో..



భాగ్యానిచ్చే భోగి, సరదా నిచ్చే సంక్రాంతి, కమ్మని కనుమ, కొత్త సంవత్సరంలోకి కొత్త వెలుగులను నింపాలని కోరుకుంటూ మీకు మీ కుటుంబ సభ్యులకు శ్రేయోభిలాషులకు సంక్రాంతి శుభాకాంక్షలు

### సెలవు

పాఠకులకు, ప్రకటన కర్తలకు, మిత్రులు, శ్రేయోభిలాషులకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు. నేడు(మంగళవారం) సంక్రాంతి పండుగ సందర్భంగా పెన్ పవర్ కార్యాలయానికి సెలవు కావున పత్రిక పునర్దర్శనం 16.01.2025

## కేసీఆర్ క్షమాపణ చెబితే .. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా

- బీఆర్ఎస్ హయాంలో ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకున్నారని విమర్శ
- పాడి కౌశిక్ రెడ్డి వీధి రౌడీలా ప్రవర్తించాడని ఆగ్రహం
- ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశానన్న సంజయ్

**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఇతర పార్టీల నుంచి ఎమ్మెల్యేలను చేర్చుకున్నారని, అందుకుగాను కేసీఆర్, కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని, ఆ తర్వాత వారు తమ పదవులకు రాజీనామా చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ అన్నారు. అప్పుడే తానూ తన పదవికి



వివరాలు 2లో..


## జమ్మూకశ్మీర్‌లో జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ

- టన్నెల్ లోపలకు వెళ్లి పరిశీలించిన ప్రధాని మోదీ
- కార్యక్రమంలో పాల్గొన్న లెఫ్టినెంట్ గవర్నర్ సిన్హా, సీఎం ఒమర్ అబ్దుల్లా, గడ్కరీ
- రూ.2,700 కోట్లతో జడ్ మోడ్ సొరంగం నిర్మాణం

వివరాలు 2లో..



## తిరుమల రెండో ఘాట్ రోడ్డులో ప్రమాదం



- తిరుపతి నుంచి తిరుమల వెళుతున్న ఆర్టీసీ బస్సు
- హరిణి వనం దాటిన తర్వాత అదుపుతప్పి పిట్టగోడను ఢీకొట్టిన వైనం
- రోడ్డుపైనే నిలిచిపోయిన బస్సు... కిలోమీటరు మేర నిలిచిన ట్రాఫిక్
- పొక్లెయిన్ సాయంతో బస్సును తొలగించిన టీటీడీ సిబ్బంది

వివరాలు 2లో..

## రేషన్ కార్డులోని ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్న బియ్యం ఫ్రీ

**హైదరాబాద్ పెన్ పవర్:** రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా 6 కిలోల సన్న బియ్యం ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం (జనవరి 13) రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాల అమలుపై ఖమ్మం కలెక్టరేట్ లోఉప ముఖ్యమంత్రి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,

వివరాలు 2లో..



## మనం తప్పు చేస్తూ ఇతరుల ప్రాణాలను ప్రమాదంలో పడేయవద్దు



**హైదరాబాద్ పెన్ పవర్:**ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా మనం తప్పు చేస్తూ ఇతరుల ప్రాణాలను ప్రమాదంలో పడేయవద్దని తెలంగాణ మంత్రి సీతక్క సూచించారు. ఈరోజు ఆమె ఆసిఫాబాద్ లో జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలంటే అందరూ రోడ్డు భద్రతా

వివరాలు 2లో..

- రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలన్న సీతక్క
- బైక్‌పై వెళ్లేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వెల్లడి
- ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చన్న మంత్రి

## భోగి వేడుకల్లో కేటీఆర్, హరీశ్ రావు, కవిత..

### ఎల్బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నివాసంలో భోగి వేడుకలు

### హాజరైన కేటీఆర్, హరీశ్, కౌశిక్ రెడ్డి తదితరులు

### కేబీఆర్ పార్క్ వద్ద వేడుకల్లో పాల్గొన్న కవిత

**హైదరాబాద్ పెన్ పవర్:**రెండు తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. ఎల్బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నివాసంలో భోగి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు హరీశ్ రావు, పాడి కౌశిక్ రెడ్డి, ముఠా గోపాల్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

## ముక్కలైపోయిన ఇండియా కూటమి

ఇండియా కూటమి మూడునాళ్ల ముచ్చటే అని తేలిపోయింది. విభిన్న సిద్ధాంతాలు, అభిప్రాయాలు గల దాదాపు 24 పార్టీలు ఏకంకావడమే అరుదు. జెడి(యు) అధినేత నితీశ్ కుమార్ సూచనతో కేంద్రంలో బిజెపిని 2024 పార్లమెంటు ఎన్నికలలో ఓడించడమే లక్ష్యంగా కూటమి ఏర్పడింది. అనూహ్యంగా కాంగ్రెస్ కూటమిలో పెద్దన్నపాత్ర వహించాల్సి వచ్చింది. కూటమి కన్వీనర్‌గా నితీశ్ కుమార్‌ను ఎన్నుకోవాలన్న భావన అదిలోనే దెబ్బతింది. ఫైర్ బ్రాండ్‌గా పేరుపొందిన మమతా బెనర్జీ మొదటినుంచి ఇండియా కూటమిపట్ల పెద్దగా ఆసక్తి చూపలేదు. కాంగ్రెస్ పెత్తనం ఆమెకు అసలే ఇష్టం లేదు. ఇక కమ్యూనిస్టులు అంటే ఎప్పుడూ చుక్కెదురే.కూటమిలో లెఫ్ట్ పార్టీలతో సహ భాగస్వామిగా ఉండేందుకు విముఖత చూపారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 'ఇండియా' కూటమికి చెందిన కీలక పార్టీలు కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ(ఆ?ప)కి మద్దతు ప్రకటించాయి. దీంతో కూటమికి నేతృత్వం వహిస్తున్న కాంగ్రె స్ ఏకాకిగా మారింది. తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌దీ పార్టీలు ఆప్‌కు మద్దతు ప్రకటించడమే కాకుండా ఎన్నికల ప్రచారంలో కేజ్రీవాల్‌కు అండగా నిలవాలని నిర్ణయించాయి. ఢిల్లీలో ఆప్ పార్టీ బలంగా ఉందని శివసేన(యూబీటీ) ప్రకటించింది. ఈ పరిణామంతో అసలు ఇండియా కూటమి అస్తిత్వంలో ఉందా? లేదా? అన్న విషయం చర్చగా మారింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఈ కూటమి భేటీ ఒక్కటి కూడా జరగకపోవడం ఇక్కడ గమనార్హం. అయితే, ఢిల్లీలో కాంగ్రె?సకు ఆప్ ప్రత్యర్థి పార్టీయేనని, ఆ పార్టీతో తమకు ప్రాంతీయ స్థాయిలో అవగాహన లేదని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్, కేరళలో వామపక్షాల విషయంలో కూడా ఇదే వైఖరి ప్రదర్శిస్తున్నట్టు తెలిపాయి. పార్లమెంటులో ఇండియా కూటమి సభ్యులంతా ఏకతాటిపై నడుస్తున్నారని ఈ వర్గాలు చెప్పాయి. ఇండియా కూటమి సభ్యులు సంఘటితంగా వ్యవహరించినందువల్లే వక్ఫ్ బిల్లు, జమిలి ఎన్నికల బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపించాల్సి వచ్చిందని తెలిపాయి.ఇక బెంగాల్‌లో అసెంబ్లీ గానీ, పార్లమెంటు ఎన్నికలు గానీ ఏ ఎన్నికల్లో అయినా ఒంటరిపోరే తమ సిద్ధాంతంగా ఎంచుకున్నారు. కాంగ్రెస్‌కు 2 పార్లమెంటు స్థానాలు కూడా ఇచ్చేందుకు అంగీకరించలేదు. బెంగాల్‌లో 34 ఏళ్లు అధికారంలో ఉన్నా.. నానాటికీ దిగజారిపోయాయి వామపక్షాలు. బెంగాల్‌లో 48ఏళ్లుగా అధికారానికి దూరమై ఏ ఏటికాయేడు పతనమై.. ప్రస్తుతం నామమాత్రంగా మిగిలిన కాంగ్రెస్, కమ్యూనిస్ట్ లతో కలిసినా కనీసం ఏ ఎన్నికలలోనూ విజయాన్ని అందుకోలేకపోయారు. పార్లమెంటు ఎన్నికల నాటికి కూటమిలో కీలక పార్టీలు బిజెపికి దీటుగా ఒకే ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలన్న లక్ష్యం మసక బారిపోయింది. ఆమ్‌ఆద్మీ పార్టీ కేజ్రీవాల్ పరిస్థితి మరోలా ఉంది. ఇష్టం లేకుండానే కూటమిలో చేరినట్లు కన్పించారు. లోక్‌సభ ఎన్నికల నాటికి ఢిల్లీలో పొత్తు.. పంజాబ్‌లో లేదు అన్నట్లు వ్యవహరించారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ తీరు మరోలా ఉంది. కాంగ్రెస్‌తో ఉన్నట్లే ఉన్నా.. ఎప్పటికప్పుడు ఆ పార్టీకి చెక్ పెట్టే ధోరణిలోనే వ్యవహరించారు.మధ్యప్రదేశ్‌లో కనీసం స్థానాల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ సహకరించకపోవడంతో పూర్తిగా దూరమయ్యారు. హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర ఓటమితో ఆ పార్టీపై ప్రతిపక్షాలలో ముఖ్యంగా కూటమి పార్టీలలో పూర్తిగా నమ్మకంపోయింది. కాంగ్రెస్‌కు దాదాపు అన్ని పార్టీలు దూరమయ్యాయి. జమ్మూకశ్మీర్‌లో కాంగ్రెస్ నేషనల్ కాన్ఫరెన్స్ కలిసినా, మహబూబా ముఫ్తీ ఒంటరి పోరుకు సిద్ధమయ్యారు. వయో భారం, అనారోగ్యం కారణంగా నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధినేత శరద్ పవార్ అంత చురుగ్గా రాజకీయాల్లో పాల్గొనడం లేదు. ఎన్‌సిపిను అజిత్ పవార్‌వర్గం చీల్చిన తర్వాత మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత శరద్ పవార్ ఇంటికే పరిమితమయ్యారు. తాజాగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలతో ఇండియా కూటమి పూర్తిగా రద్దయి పోయినట్లయింది. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ రెండు టర్మ్‌లుగా అధికారంలో ఉంటోందిపదేళ్లుగా కాంగ్రెస్ ఒక అసెంబ్లీ స్థానం కూడా గెలవలేదు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బిజెపి, ఆమ్‌ఆద్మీ పార్టీకి డైరెక్ట్ ఫైట్‌గా కన్పిస్తున్నాయి. దీంతో కాంగ్రెస్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి సిద్ధమైంది. ఢిల్లీలో బిజెపి అధికారంలోకి రాకుండా చూడాలంటే.. ఆమ్‌ఆద్మీ పార్టీకి గంపగుత్తగా మద్దతు ఇవ్వాలని ఇండియా కూటమిలో కీలక పార్టీలు నిర్వహించాయి. దీంతో సమాజ్‌వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్, ఆర్‌జెడి, శివసేన ఉద్ధవ్ పార్టీ ఆమ్‌ఆద్మీ పార్టీకే మద్దతుగా నిలిచాయి. దీంతో కాంగ్రెస్ ఏకాకి అయింది. ఆ పార్టీకి ఆఖరుకు నేషనల్ కాన్ఫరెన్స్ కూడా దూరమైంది. ఢిల్లీలో బీఎస్పీ, ఎంఐఎం సహా మరికొన్ని చిన్నపార్టీలు కూడా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుండడంతో కీలకమైన ఓటు బ్యాంకు చీలే అవకాశం ఉందని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. ముస్లిం ప్రభావిత నియోజకవర్గాలపై ఎంఐఎం దృష్టి పెట్టింది. ఇక, 70 నియోజకవర్గాల్లోనూ తమ అభ్యర్థులను బరిలో నిలిపేందుకు బీఎస్పీ ప్రయత్నిస్తోంది. అంతేకాదు.. ఓటర్లను ఆకర్షించేందుకు ఆయా పార్టీల ముఖ్య నాయకులు రంగంలోకి దిగుతున్నారు. అదేవిధంగా భారతీయ లిబరల్ పార్టీ(బీఎల్పీ) కూడా 70 స్థానాల్లోనూ తన అభ్యర్థులను బరిలోకి దింపింది. ఆయా పార్టీలు స్థానిక, సామాజిక వర్గ సమస్యలతోపాటు అవినీతి, లంచాలు వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకువెళు తున్నాయి.ఇండియా కూటమి అన్నది కేవలం పార్లమెంటు ఎన్నికల కోసం ఏర్పడిందని ఆయన ప్రకటించారు కూడా. దీంతో ఇండియా కూటమి ముక్కచెక్కలైనట్లు స్పష్టమైంది. కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం కలే? భవిష్యత్‌లో. ప్రతిపక్షాల ఐక్యత అసాధ్యమే అని తేలిపోయింది.

# జనవరి 26 నుంచి తెలంగాణలో 4 కొత్త పథకాలు అమలు

- మొదటి పేజీ తరువాయి

కోసం ప్రభుత్వం దాదాపు 45 వేల కోట్లకు పైగా ఖర్చు చేయబోతుందని చెప్పారు. సోమవారం (జనవరి 13) రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాల అమలుపై ఖమ్మం కలెక్టరేట్ లోఉప ముఖ్యమంత్రి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితీశ్ వి. పాటిల్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లకు 22 వేల 500 కోట్లు, రైతు భరోసాకు18 వేల కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ కోసం అదనంగా ఖర్చు చేయాల్సి ఉన్న ప్రజలకు ఇచ్చిన హామీ మేర కట్టుబడి అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి పథకంపై సంపూర్ణంగా చర్చించిన తర్వాతే మార్గదర్శకాలు జారీ చేశామని స్పష్టం చేశారు. రైతు భరోసాకు సంబంధించి వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని, ఉపాధి హామీ జాబ్ కార్డ్ ఉండి భూమి లేని వ్యవసాయ కుటుంబాలు 20 రోజులు ఉపాధి హామీ పని చేసినట్లయితే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు అవుతుందని క్లారిటీ ఇచ్చారు.

ప్రతి పథకానికి లబ్దిదారులను గ్రామ సభ పెట్టి పారదర్శకంగా ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ కమిటీల సభ్యులను భాగస్వామ్యం చేయాలని.. ప్రతి గ్రామ సభలో కార్యక్రమం పెట్టి ప్రభుత్వ లక్ష్యాలు తెలియజేయాలని పేర్కొన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి చేత జాబితా ఆమోదింపచేసుకొని మంజూరు ప్రొసిడింగ్స్ అందజేయాలని తెలిపారు. ఎంత మంది రైతులకు ఎంత రుణమాఫీ జరిగింది, ఎంత మంది రైతు భరోసా వస్తుంది, బోనస్ వచ్చిన రైతుల వివరాలు తెలియజేస్తు గ్రామాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల నిర్మాణం, మెస్ చార్జీలు 40 శాతం, కాస్మొటిక్ చార్జీల పెంపు, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 10 లక్షల ఆరోగ్య శ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ వంటి అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని గుర్తు చేశారు. రైతులకు ఇచ్చిన మాట మేరకు 21 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేశామని.. సన్న రకం ధాన్యం క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ అందించామని తెలిపారు.

# రేషన్ కార్డులోని ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్న బియ్యం ఫ్రీ

- మొదటి పేజీ తరువాయి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితీశ్ వి. పాటిల్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. నూతన రేషన్ కార్డుల జారీ అంశంలో అధికారులు మానవీయ దృక్పథంతో పని చేయాలని సూచించారు.%ూూూ =జూూణ ఎ ×అఎఅత్మీఎమ్మి వీశీఎవశ్రీ ఎశీబంవ%: ఇందిరమ్మ ఇల్లు మోడల్.. హాల్, బెడ్ రూం, కిచెన్ , హాల్, ముందు వరండా..అటాచ్డ్ బాత్రూం..

పతి సంవత్సరం సన్న బియ్యం మీద 11 నుంచి 12 వేల కోట్ల ఖర్చు చేయబోతున్నా మని తెలిపారు. నూతన రేషన్ కార్డుల జారీ, కార్డులలో నూతన సభ్యుల నమోదు వివరాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అన్నారు. అలాగే.. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో 3500 ఇండ్లు చొప్పున రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతలో పంపిణీ చేయనున్నామని చెప్పారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికి 12 వేలు అందిస్తామని, మన్మోహన్ సింగ్ నాయకత్వంలో ఆహారభద్రత చట్టాన్ని దేశంలో ప్రవేశ పెట్టామని గుర్తు చేశారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాలు

2025, జనవరి 26 నుండి ప్రారంభించబోతున్నట్లు వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రాంతంలో భారీగా నిధులు ఖర్చు చేస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని, ఈ అంశాన్ని ప్రజల దృష్టికి అధికారులు ప్రజాప్రతినిధులు తీసుకుని వెళ్లాలని పిలుపునిచ్చారు.

# కేసీఆర్ క్షమాపణ చెబితే .. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా

- మొదటి పేజీ తరువాయి

రాజీనామా చేస్తానన్నారు.కరీంనగర్ జిల్లా సమీక్షా సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వీధి రౌడీలా ప్రవర్తించారని సంజయ్ విమర్శించారు. కౌశిక్ రెడ్డి స్వతహాగా చేశారా? ఎవరైనా రెచ్చగొడితే చేశారా? అనేది తెలియాలన్నారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. నివేదిక తెప్పించుకొని చర్యలు తీసుకుంటారని భావిస్తున్నామన్నారు.సంజయ్ గత ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున గెలిచి, ఆ తర్వాత కాంగ్రెస్ లో చేరిన సంగతి తెలిసిందే. ఈ అంశాన్నే ఎత్తిచూపుతూ నిన్న పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు. దాంతో, సమీక్ష సమావేశంలో, మంత్రుల ఎదురుగానే కౌశిక్ రెడ్డి, సంజయ్ మధ్య ఘర్షణ జరిగింది.

# భోగి వేడుకల్లో కేటీఆర్, హరీశ్ రావు, కవిత..

- మొదటి పేజీ తరువాయి

తదితరులు పాల్గొన్నారు.

మరోవైపు కేబీఆర్ పార్క్ వద్ద తెలంగాణ సంస్కృతి ఆధ్వర్యంలో భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ... హైదరాబాద్ నడిబొడ్డున పల్లె వాతావరణాన్ని సృష్టించి భోగి వేడుకలు నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. భోగి అంటేనే ప్రతికూలతలను విడిచిపెట్టి కొత్త ఉత్సాహంతో ముందుకు వెళ్లడమని అన్నారు.

# వైఎస్ బతికి ఉన్నా తెలంగాణ వచ్చేది

- మొదటి పేజీ తరువాయి

చీఫ్ విప్‌గా ఉన్నానని, ఆ సమంలో వైఎస్సార్ తనను పిలిచి తెలంగాణకు అనుకూలమంటూ తీర్మానం పెట్టాలని సూచించారు. ఇప్పుడు ఈ బిల్లు పెడితే రాష్ట్రంలో అధికారం కోల్పోతామని చెప్పానని అన్నారు. అది పై నుంచి వచ్చిన ఆర్డర్ అని, తప్పక పాటించాలని అన్నారని తెలిపారు.

ప్రణబ్ ముఖర్జీ పంపారని చెప్పారన్నారు. ఒక్క సారి ప్రణబ్ ముఖర్జీతో మాట్లాడాలని రిక్వెస్ట్ చేశానని చెప్పారు. ఈ మేరకు మాట్లాడి స్వల్ప మార్పు చేయించారని అన్నారు. 'తెలంగాణకు మేం వ్యతిరేకం కాదు' అని మార్పించారని తెలిపారు. తెలంగాణ ఏర్పాటును అడ్డుకోలేకపోయారన్న అపప్రధ తనపై సరికాదని, వైఎస్ ఉన్నా అడ్డుకోలేకపోయేవారని అన్నారు. రాష్ట్ర విభజన జరగదనే తాము అనుకున్నామని.. దురదృష్టవశాత్తు రాష్ట్రం విడిపోయిందని కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. వైఎస్ ఉన్నా విభజన ఆగేది కాదని చెప్పారు.

# రాబోయేది బీసీ రాజ్యమే

- మొదటి పేజీ తరువాయి

ప్రమోషన్లలో రిజర్వేషన్లు లేకపోవడం వల్ల బీసీ ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.రాజ్యాంగాన్ని సవరించి బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. దేశంలో బీసీ ఉద్యమం బలంగా ఉందన్నారు. ప్రస్తుతం గల్లీ నుంచి ఢిల్లీ వరకు బీసీ నినాదం నడుస్తోందని తెలిపారు. బీసీ ఉద్యమాన్ని రాజకీయ నాయకులు నడిపించవద్దని... బీసీ మేధావులే దీనిని ముందుకు నడిపించాలన్నారు. బీసీ మేధావులు మరింత బలమైన ఉద్యమంగా మార్చాలన్నారు.

# మనం తప్పు చేస్తూ ఇతరుల ప్రాణాలను ప్రమాదంలో పడేయవద్దు

- మొదటి పేజీ తరువాయి

ప్రమాణాలను పాటించాలన్నారు. బైక్‌పై వెళ్లేవా రు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు.పార్టీలకు వేలాది రూపాయలు ఖర్చు చేసే మనం హెల్మెట్ కోసం వెయ్యి రూపాయలు ఖర్చు చేయకపోవడం బాధాకరమన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చున్నారు.

కాగా, మంత్రి సీతక్క ఆ తర్వాత ఆసిఫాబాద్ జిల్లాలోని జంకాపూర్‌లో మోడల్ అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. అంగన్వాడీ చిన్నారులకు రంగురంగుల యూనిఫాంలు పంపిణీ చేసి, బాలామృతం తినిపించారు.

## జమ్మూకశ్మీర్‌లో జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ

**పెన్ పవర్ డెస్క్:**ప్రధాని నరేంద్రమోదీ ఈరోజు జమ్మూకశ్మీర్‌లోని గాందర్‌బల్ జిల్లాలోని జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత టన్నెల్ లోపలికి వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, సీఎం ఒమర్ అబ్దుల్లా, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పాల్గొన్నారు. శ్రీనగర్ –లేహ్ జాతీయ రహదారిపై సోన్ మార్గ్ ప్రాంతంలో రూ.2,700 కోట్లతో ఈ జడ్ మోడ్ సొరంగాన్ని నిర్మించారు. కొండచరియలు, మంచు కారణంగా రాకపోకలకు సమస్యగా మారడంతో ఈ టన్నెల్‌ను నిర్మించారు. ఇది సముద్రమట్టానికి 8,650 అడుగుల ఎత్తులో ఉంది. ఈ సొరంగం ఆరున్నర కిలోమీటర్ల పొడవు ఉంటుంది. 2015లో ప్రారంభమైన దీని నిర్మాణ పనులు గత ఏడాది పూర్తయ్యాయి.

# తిరుమల రెండో ఘాట్ రోడ్డులో ప్రమాదం

**పెన్ పవర్ డెస్క్:**తిరుమల రెండో ఘాట్ రోడ్డులో నేడు ప్రమాదం చోటు చేసుకుంది. తిరుపతి నుంచి తిరుమలకు వెళుతున్న ఆర్టీసీ బస్సు హరిణి వనం దాటిన తర్వాత అదుపుతప్పి ఘాట్ రోడ్డు పక్కన ఉన్న పిట్టగోడను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులోని పలువురు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. బస్సు ప్రమాదంతో రెండో ఘాట్ రోడ్డుపై కిలోమీటరు వరకు ట్రాఫిక్ నిలిచిపోయింది. ప్రమాద ఘటనపై వెంటనే స్పందించిన టీటీడీ అధికారులు... పోక్లెయిన్ సాయంతో బస్సును తొలగించి ట్రాఫిక్ ను పునరుద్ధరించారు. కాగా, పిట్టగోడ బలంగా ఉండడంతో బస్సు రోడ్డుపైనే నిలబడిందని, లేకుంటే, పక్కనే ఉన్న భారీ లోయలో పడి పెను ప్రమాదం జరిగేదని భక్తులు భయాందోళనలు వ్యక్తం చేశారు.

## జపాన్ లో భారీ భూకంపం

- మొదటి పేజీ తరువాయి

జపాన్ కాలమానం ప్రకారం.. సోమవారం రాత్రి 9.19 గంటలకు భూకంపం సంభవించినట్లు జపాన్ వాతావరణ శాఖ తెలిపింది. నైరుతి ద్వీపం క్యూషు, దాని సమీపంలోని కొచ్చి ప్రిఫెక్చర్‌లో ప్రకంపనలు సంభవించాయి. ఎంతమేరకు నష్టం జరిగిందనే వివరాలు తెలియాల్సి ఉంది. భూకంప కేంద్రం సముద్రంలో 48 కిలోమీటర్ల లోతులో కేంద్రీకృతం అయినట్లు సునామీ హెచ్చరికలు జారీ చేసింది జపాన్ వాతారణ శాఖ తెలిపింది.

## కేంద్రానికి థ్యాంక్స్: ప్రపంచ దేశాలకు తెలంగాణ పసుపు : కోదండరెడ్డి




**హైదరాబాద్:** నిజామాబాద్ లో పసుపు బోర్డు ద్వారా తెలంగాణ పసుపు ఇకపై ప్రపంచ దేశాలకు చేరనుందని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అన్నారు. నిజామాబాద్ లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల ఆయన మోడీ సర్కార్ కు కృతజ్ఞతలు తెలిపారు. 2025, జనవరి 14వ తేదీ నుంచి నిజామాబాద్ కేంద్రంగా పసుపు బోర్డు ప్రధాన కార్యాలయ ఏర్పాటు కార్యకలాపాలు ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. నిజామాబాద్ పసుపు రైతుల కష్టాలు ఈ సంక్రాంతి పర్వదినం నుండి తీరనున్నాయన్నారు. పసుపు బోర్డు ఏర్పాటు చేసి, కార్యకలాపాలు చేపడ్తునందుకు తెలంగాణ పసుపు రైతుల తరుపున కేంద్రానికి, ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. అదే విధంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి, నిజామాబాద్ ఎంపీ అరవింద్ కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతో త్వరతగతిన పసుపు బోర్డు కార్యకలాపాలు నిర్వహించడానికి కేంద్ర సర్కార్ ముందుకొచ్చిందని గుర్తుచేశారు.తెలంగాణలోని నిజామాబాద్ లో జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే.. జాతీయ పసుపు బోర్డు చైర్ పర్సన్ గా నిజామాబాద్ కు చెందిన పల్లె గంగారెడ్డి నియమితులయ్యారు. అంకాపూర్ గ్రామానికి చెందిన రైతు పల్లె గంగారెడ్డి ప్రస్తుతం బీజేపీలో సీనియర్ నేతగా, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం 2025, జనవరి 13న ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే.. నిజామాబాద్ లో ఏర్పాటు చేయనున్న జాతీయ పసుపు బోర్డు ప్రారంభోత్స తేదీని కూడా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

## మందా జగన్నాథంకు నివాళులర్పించిన ఎంపీ డాక్టర్ మల్లు రవి



**హైదరాబాద్:** మాజీ ఎంపి మందా జగన్నాథం ఆదివారం తుదిశ్వాస విడిచిన విషయం తెలుసుకొని అర్పించిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, ,షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ సోమవారం నాడు చంపాపేటలోని మందా జగన్నాథం 0 నివాసంలో ఆయన పార్థివదేహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. అయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. తరువాత వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు.తన సుధీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ప్రజలకు ఎనలేని సేవలు అందించారని, ఆయన మరణం తీరని లోటని ఎంపీ డాక్టర్ మల్లు రవి ఆవేదన వ్యక్తం చేసారు. ఉమ్మడి పాలమూరు జిల్లా వాసిగా ఆయనతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు గుడ్ న్యూస్.. ఇంటికే కుంభమేళా జలాలు.. ఎలాగంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** మహాకుంభ మేళా మొదలైంది. 12 ఏండ్లకు ఒక్కసారి వచ్చే ఈ పండుగ వేళలో త్రివేణి సంగమ క్షేత్రమైన ప్రయాగ్ రాజ్ లో పుణ్యస్నానాలు చేయాలని చాలా మంది కోరుకుంటారు. కుంభ స్నానం చేయడం వల్ల అనేక పాపాలు హరిస్తాయని భక్తులు విశ్వసిస్తారు. అక్కడికి వెళ్లి స్నానం చేయలేని వారు త్రివేణి సంగమ జలాలతో పుణ్యస్నానాలు చేసి ఆ ఫలాన్ని పొందవచ్చని శంకరాచార్య స్వామి అవిముక్తేశ్వరానంద చెప్పారు. రెండు, మూడు చుక్కల నీటిని ఇంట్లో స్నానం చేసే నీటిలో కలుకోవాలని అన్నారు. త్రివేణి సంగమ జలాలను పలు స్వచ్ఛంద సంస్థలు ఉచితంగా అందిస్తున్నాయి. పుణ్య స్నానం ఆచరించిన తర్వాత దాన ధర్మాలు చేయాలని అవిముక్తేశ్వరానంద సూచించారు. 'ది త్రివేణి సంగం వాటర్ డెలివరీ సర్వీస్' త్రివేణి నుండి నేరుగా నీటిని డెలివరీ చేస్తుంది. దీంతో పాటు ఫ్లిప్ కార్ట్ లోనూ మహాకుంభ్ నీటి బాటిళ్లు అందుబాటులో ఉన్నాయి. కాకపోతే డెలివరీ చార్జీలు మాత్రం వసూలు చేస్తున్నారు.

## తెలుగు లోగిళ్లలో సంక్రాంతి శోభ

**హైదరాబాద్ పెన్ పవర్:** సంక్రాంతి శోభతో తెలు గు లోగిళ్లు వెలుగులీనుతు న్నాయి. భోగభాగ్యాల సంక్రాంతిని ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకుంటు న్నారు. పట్టణం నుంచి పల్లెకు చేరిన వారంతా వేకువజామునే లేచి భోగి మంటలు వేశారు. ఆటపాటలతో సందడి చేస్తున్నారు. రాష్ట్రంలో సంక్రాంతి సందడి కనిపి స్తోంది.విశాఖ సాగరతిరంలో పం డుగను వైభవంగా జరుపు కుం టున్నారు. నగరంలో ప్రజలు వేకువజామునే భోగి మంటల వేశారు.జగదాంబ జంక్షన్, పలు ప్రాంతాల్లో అపార్ట్మెంట్ వాసులు భోగి వేడుకలతో సరదాగా ఎంజాయ్ చేశారు. సంప్రదాయ వస్త్రాలతో యువత సందడి చేశారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై మూడు కేసులు నమోదు

**హైదరాబాద్ పెన్ పవర్:** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై మూడు కేసులు నమోదు అయ్యాయి. కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు పలు సెక్షన్స్ కింద కేసు నమోదు చేసారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ పై దురుసుగా ప్రవర్తించారని.. అయన పి.ఎ పిర్యాదు చేసారు. ఎమ్మెల్యే పిర్యాదు మేరకు కేసు నమోదు అయింది. సమిక్షా సమావేశంలో గందరగోళం సృష్టించి, పక్కదారి పట్టించారాని ఆర్డీవో మహేశ్వర్ పిర్యాదు మేరకు మరో కేసు నమోదు అయింది. తన పట్ల దురుసుగా ప్రవర్తించారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం ఇచ్చిన పిర్యాదు పై కేసు నమోదు అయింది.

## యువతతోనే అభివృద్ధి చెందిన దేశంగా భారత్ ప్రధాని మోదీ

**హైదరాబాద్ పెన్ పవర్:** యువత ప్రోద్భలంతో సామాజికంగా సాంస్కృతికంగా సాధికరత సాధించి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా నిలుస్తుందని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్' లో ఈ మేరకు ప్రధాని మోడీ మాట్లాడారు. దేశ యువత సామర్థ్యాలు భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలుపుతాయి. అభివృద్ధి చెందిన భారత్ ఆర్థికంగా వ్యూహాత్మకంగా సామాజికంగా సాంస్కృతికంగా సాధికరత పొందుతుంది అని మోదీ అన్నారు.

## బీజేపీ విజయంతో వాటికి తెర పడినట్లయింది: అమిత్ షా

**హైదరాబాద్ పెన్ పవర్:** , మహారాష్ట్రలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయంతో శరద్ పవార్ రాజకీయాలకు తెర పడినట్లయిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఎన్‌సీపీ ఎస్పీ, అధినేత శరద్ పవార్ పై ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మహారాష్ట్రలో 1978 నుంచి పవార్ ఓ రకమైన రాజకీయాలు చేశారని, వాటికి ఇప్పుడు తెరపడిందన్నారు. తద్వారా రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న తమ సంకల్పం నెరవేరిందని చెప్పారు.

## ఆక్రమణలు తొలగింపు

**హైదరాబాద్ పెన్ పవర్:** బద్వేల్ పురపాలక సంఘం లోని చపాతీ గ్రౌండ్ దగ్గర సర్వే నం.914 నందు 03.08 సెంట్ల పురపాలక సంఘానికి చెందిన స్థలాన్ని నిన్న రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు బోర్డు ను తొలగించి ఆక్రమణ చేయుటకు ప్రయత్నం జరుగుతుందని తమ దృష్టికి వచ్చిదని మున్సిపల్ కమిషనర్ నర్సింహారెడ్డి తెలిపారు. తక్షణమే పట్టణ ప్రణాళిక అధికారులను అప్రమత్తం చేయడంతో పట్టణ ప్రణాళిక అధికారులు తగు చర్యలు తీసుకొని తిరిగి హెచ్చరిక బోర్డు నాటడం జరిగిందిబి .
పురపాలక సంఘంలో ప్రభుత్వ స్థలాలు అక్రమిస్తే చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.అదే విధంగా ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన యెడల చేపట్టిన నిర్మాణాలు కూల్చి వేయడం జరుగుతుందని బద్వేలు మున్సిపల్ కమిషనర్ తెలిపారు

# నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయం.. కేంద్రం గ్రీన్ సిగ్నల్




**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలోని నిజామాబాద్ లో జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే.. జాతీయ పసుపు బోర్డు చైర్ పర్సన్ గా నిజామాబాద్ కు చెందిన పల్లె గంగారెడ్డి నియమితులయ్యారు. అంకాపూర్ గ్రామానికి చెందిన రైతు పల్లె గంగారెడ్డి ప్రస్తుతం బీజేపీలో సీనియర్ నేతగా, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం 2025, జనవరి 13న ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే.. నిజామాబాద్ లో ఏర్పాటు చేయనున్న జాతీయ పసుపు బోర్డు ప్రారంభోత్స తేదీని కూడా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని.. 2025, జనవరి 14వ తేదీన ఉదయం 10 గంటలకు నిజామబాద్ లోని నిఖిల్ సాయి ఇంటర్నేషనల్ హోటల్ లో జాతీయ పసుపు బోర్డు ప్రారంభోత్స కార్యక్రమం జరగనుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. నిజామాబాద్ లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని లోక్ సభ ఎన్నికల సందర్భంగా ప్రధాని మోడీ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. హామీ ఇచ్చిన మేరకు పసుపు బోర్డు కేంద్ర ప్రధాన కార్యాలయాన్ని నిజామాబాదులోనే ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎక్కువ విస్తీర్ణంలో పసుపును పండించే తమ రాష్ట్రంలోనే పసుపు బోర్డు కేంద్ర కార్యాలయాన్ని పెట్టాలని మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి బీజేపీ నాయకులు తీవ్రస్థాయిలో కేంద్ర ప్రభుత్వం మీద తీవ్ర ఒత్తిడిని తెచ్చినా ఇచ్చిన మాట కోసం నిజామాబాదులోనే బోర్డ్ కేంద్ర కార్యాలయం ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్రం ప్రభుత్వం అనౌన్స్ చేసింది. నిజామాబాద్ లో పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో.. స్థానిక బీజేపీ ఎంపీ అర్వింద్ సక్సెస్ అయ్యారని బీజేపీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పసుపు బోర్డు రానుండడంతో ప్రపంచ పసుపు హబ్ గా నిజామాబాద్ మారనుంది. నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, నిర్మల్ జిల్లాల్లో కూడా విరివిగా ఏర్పాటు కానున్న పసుపు శుద్ధి కర్మాగారాలు, ప్రాసెసింగ్, ప్యాకింగ్ యూనిట్లు. పసుపుతో పాటు స్థానిక ఇతర వ్యవసాయ ఉత్పత్తుల అనుబంధ పరిశ్రమలు కూడా ఏర్పాటయ్యే అవకాశం ఉంది. పసుపు బోర్డు ఏర్పాటుతో జిల్లాలో రవాణా సౌకర్యాలు, ప్రత్యేక గూడ్స్ రైళ్ల రాకపోకలు పెరగనున్నాయి. దీంతో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందనుందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పసుపు బోర్డు కేంద్ర కార్యాలయం ఏర్పాటుతో యువతకు పెరగనున్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో జిల్లా వ్యాప్తంగా పసుపు రైతులు, బీజేపీ కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు.

## రంగులమయంగా పల్లెటూరులు

**హైదరాబాద్ పెన్ పవర్:**
సంక్రాంతి పండుగ శోభతో రంగులమయంగా పల్లెటూరులు దర్శనమిస్తున్నాయి. మన రాష్ట్రంలో రైతులు,ప్రజలు జరుపుకునే సాంప్రదాయమైన పెద్ద పండుగ సంక్రాంతి.పల్లెటూరులో మూడు రోజులపాటు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో చిన్న పెద్ద తేడా లేకుండా సంక్రాంతి పండుగలను ప్రజలు నిర్వహించుకుంటారు.సంక్రాంతి పండుగలో మొదటి రోజైనా భోగి పండుగ రోజున ప్రజలు వేకువజామునే లేచి నువ్వుల పిండితో స్నానాలను ఆచరించి,నూతన వస్త్రాలను ధరించి, ఇంటి ముందు రంగురంగుల ముగ్గులను వేసి,ముగ్గులపై భోగి మంటలను వేసి భోగి పండుగను ఘనంగా నిర్వహించారు.అనంతరం చిన్నపిల్లలకు పెద్దలు తలపై పూలు,భోగి పళ్ళను వేసి పెద్దలు చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం ప్రజలు గృహాలలో వివిధ రకాల పిండి వంటలను చేసుకుని కుటుంబ సభ్యులు తమ బంధుమిత్రులతో కలసి సంతోషకరంగా భోజనాలను చేస్తూ భోగి పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ పండుగ సందర్భంగా చిన్నారులు గాలి పటాలను ఎగురవేస్తూ ఎంతో ఆనందంగా పండుగను జరుపుకున్నారు.ఈ సంక్రాంతి పండుగలో గంగిరెద్దుల కోలాహలం,హరిదాసు గీతాలు,కోళ్ల పందాలు చాలా ప్రత్యేకం.

## ఇరుముడి మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే

**హైదరాబాద్ పెన్ పవర్:**
ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలోని బెస్తగేరి ఆంజనేయస్వామి వారి ఆలయంలో సోమవారం నిర్వహించిన ఆంజనేయ స్వామి మాల ధారణ చేసిన స్వాముల ఇరుముడి మహోత్సవ కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్వాములతో కలిసి ఆంజనేయ స్వామికి వారికి ప్రత్యేక పూజలు చేశారు
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో ఆధ్యాత్మికతను పెంపొందించే ఇలాంటి మాలధారణ కార్యక్రమాలు మనలో ఐక్యతను పెంపొందిస్తాయని ఆధ్యాత్మిక కార్యక్రమాలలో గ్రామంలోని ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన సూచించారు.
కార్యక్రమంలో ఆగారం ప్రకాష్ క్యామరాజు బెస్త నారాయణ సీనియర్ కాంగ్రెస్ లీడర్ గంజాయి రమేష్ ఆంజనేయ స్వామి మాలధారణ గురుస్వాములు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీవిరమణ వయసుపెంపు ప్రభుత్వానికి ఆత్మహత్య సదృశ్యం

**హైదరాబాద్ పెన్ పవర్:** ఎన్ని డిమాండ్లు వచ్చినా , ఎంత ఆర్థిక ఇబ్బందులు ఉన్నాఉద్యోగుల పదవీ విరమణ వయసు 63 ఏళ్లకు పెంచే ఏమైనా ప్రతిపాదనలను , ప్రయత్నాలను తెలంగాణ ప్రభుత్వము తక్షణం విరమించుకోవాలని , అది ప్రభుత్వానికి , పార్టీ కి చెడ్డపేరు తెస్తున్నదని జాతీయ ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు, విశ్రాంత చీఫ్ ఇంజనీర్ ఆళ్ల రామకృష్ణ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు.. ఈ మేరకు ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత మూడు రోజులుగా వివిధ వార్తా ఛానళ్లు ల లో ఉద్యోగ విరమణ పెంపుపై వార్తలు ప్రసారం అవుతున్నాయని , అయినా ప్రభుత్వం నుండి ఎటువంటి ఖండన రాలేదని,గత ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయసు 61 ఏళ్లకు పెంచి పెద్ద తప్పు చేసిందని.. దాని ప్రతిఫలంగా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా ఓటమిపాలైందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడానికి రాష్ట్రములోని లక్షలాది నిరుద్యోగులు ఎంతో కృషి చేశారని , జాబ్ క్యాలండరు కోసం వేయికళ్లతో ఎదురు చూస్తున్నారని ఆయన వివరించారు. నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లకుండా ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 63 ఏళ్లకు పెంచి తెలంగాణలో పెద్ద ఎత్తున నిరుద్యోగులు , విద్యార్థులు ఉద్యమాలు చేపట్టే అవకాశాలు కు ఆస్కారం ఇవ్వవద్దని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార గౌడ్ ను మరియు అద్దంకిదయాకర్ వంటి ప్రముఖకాంగ్రెస్ నాయకుల ను కలిసి అభ్యర్థించారు.ఇప్పటికే ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఎన్నో వ్యయ ప్రయాసలు భరిస్తూ ఎన్నో ఏళ్లుగా పరీక్షలకు ప్రిపేర్ అవుతూ, ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్నారని ఆళ్ల రామకృష్ణ అన్నారు. ఈ ఇలాంటి తరుణంలో ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచి నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టవద్దని విరమణ వయసు పెంచే ప్రతిపాదన లు ఉంటే మానుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.

## డాక్టర్.మంద.జగన్నాథం కి ఘనంగా నివాళులు అర్పించిన వనపర్తి బీ ఆర్ యస్ పార్టీ నాయకులు

**హైదరాబాద్ పెన్ పవర్:** .వనపర్తి పట్టణం మాజీ మంత్రి నివాసంలో బి.ఆర్.ఎస్ పార్టీలో సుదీర్ఘకాలం పని చేసి లోక్ సభ సభ్యులుగా దిల్లీలో ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా జగన్నాథం విశేష సేవలు అందించారని నాయకులు గట్టు యాదవ్ ,వాకిటి శ్రీధర్,పి.రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్ కౌన్సిలర్ నాగన్న యాదవ్ , నాయకులు గులాం ఖాదర్, చిట్యాల రాము , జోహెబ్ హుసేన్ , మాజీ సర్పంచ్ గౌడ నాయక్ , స్టార్ రైమ్ , గంధం విజయ్ , నాగరాజ్ , విజయ మోహన్ బాబు నాయక్ శివ లక్ష్మణ్ వజ్రాల రమేష్ సత్తి కృష్ణయ్య అన్నారు.వారి సేవలు చిరస్మరణీయం అని ఆయన ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని కోరుకున్నారు.శ్రీ

## మాజీ ఎంపీకి నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు...

**హైదరాబాద్ పెన్ పవర్:**
కొలిమిగుండ్ల మండలంలోని హౌసింగ్ ఆఫీస్ వద్ద నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ మంద జగన్నాథంకు కొలిమిగుండ్ల ఎమ్మార్పీఎస్ నాయకులు దస్తగిరి , టి.నాగాంజనేయ, తదితరులు కలిసి సోమవారం నివాళులర్పించారు. గత కొద్దిరోజుల నుండి మాజీ ఎంపీ మంద జగన్నాథం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. మాజీ ఎంపీ మందా జగన్నాథం నాగర్ కర్నూల్ నుండి నాలుగు సార్లు ఎంపీగా గెలిచారని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. మాదిగ సమాజం కోసం గలం ఇప్పిన తొలి నేత మాజీ ఎంపీ మంద జగన్నాథం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ గారి దస్తగిరి, టి నాగాంజనేయ, కొండ రామచంద్ర, మంద నారాయణ, మాణిక్ భాష, చింతమాను ప్రసాద్, మంద వెంకటేష్, చించుగాల్ల చిరంజీవి పాల్గొన్నారు.

## కెసిఆర్ కుటుంబ అవినీతి అక్రమాలను వెలికి తీయాలి

**హైదరాబాద్: పెన్ పవర్:** మాజీ సీఎం కేసీఆర్ కు టుంబ అవినీతి అక్రమాలను వెలికితీసి వారిపై చర్యలు చేపట్టాలని మాజీఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రవీంద్రనాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ... గత పది ఏళ్లటి ఆర్ఎస్ పాలనలో కెసిఆర్ లక్షల కోట్ల ప్రజాధనాన్నిదుర్వినియోగంచేసి దిగ మింగారని తీవ్రంగా ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిన కెసిఆర్ కు ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పి, పార్లమెంట్ ఎన్నికల్లో గుండుసున్నా ఇచ్చారన్నారు. అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్నిసరిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అడుగడుగునా అడ్డుకుంటున్నారన్నారు. వారిని లెక్కచేయ కుండా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ని లొట్టబ పీసు సీఎం, చిట్టినాయుడు, సన్నాసి అని కేటీఆర్ అవాక్కులు చివాక్కులు పలుకుతున్నారని... నోటిని అదుపులోపెట్టుకోవాలని రవీంద్ర నాయక్ హెచ్చరించారు.ఇలాంటి వారిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పదేండ్లలో రాష్ట్రంలో విధ్వంసం సృష్టించారని ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టిన బుద్ధి రాలేదన్నారు. ఫార్ములా ఈ రేసులో కేబినెట్ అనుమతి లేకుండా సర్కార్ సొమ్మును అప్పనంగా మింగేసిన కేటిఆర్, అవినీతి కుంభకోణం, లిక్కర్ స్కాం, కాళేశ్వరం వంటి పెద్ద స్కాములపై తక్షణమే చర్యలుతీసుకోవాలని కోరారు.



## రెండు రాష్ట్రాల ఈఎన్సీ అధికారులతో మాట్లాడిన మంత్రి జూపల్లి

**హైదరాబాద్:** పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ఈఎన్సీ అధికారులతో మాట్లాడారు. అలంపూర్ తాలూకా ఆర్డీఎస్ తుమ్మిళ్ల ప్రాజెక్టును ఆనుకుని ఉన్న రైతులు చాలా రోజులుగా సాగు నీటి కొరత కారణంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి ఇరు రాష్ట్రాల ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యమైనదిగా తీసుకోవాలని కోరారు . ఎలాగైనా సోమవారం రాత్రి వరకు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి ఒకటి రెండు రోజుల్లో నీటిని విడుదల చేసే దిశగా ప్రయత్నాలు చేస్తా ఉన్నామని అలంపూర్ నియోజక వర్గ రైతుల ఎవరు అధైర్యపడవద్దు అని ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సంపత్ కుమార్ తెలిపారు.



# ఊరు వెళ్లిన మహానగరం

**హైదరాబాద్, జనవరి 13, పెన్ పవర్:** తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి ప్రారంభమైంది. ప్రధానంగా ఏపీలో అతి పెద్ద పండుగగా సంక్రాంతికి పేరు ఉంది. ఎక్కడ ఉన్నా.. ఎంత దూరంలో ఉన్నా.. సంక్రాంతి నాడు సొంత గ్రామాన్ని వెతుక్కుని రావడం ఆనవాయితీగా వస్తోంది. అందుకే సంక్రాంతి సమయాల్లో నగరాలు నిర్మానుష్యంగా మారుతాయి. గ్రామాలు కళకళలాడుతుంటాయి. అయితే ఇప్పుడు ఏపీవ్యాప్తంగా సంక్రాంతి ప్రారంభమైంది. మరోవైపు పిల్లలకు పండగ సెలవులు కూడా ఇచ్చారు. దీంతో ఒక్కొక్కరు స్వగ్రామాలకు వస్తున్నారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. ఇంకోవైపు శ్రమజీవులు స్వగ్రామాలకు వెళ్లడంతో హైదరాబాద్ నగరం ఖాళీగా కనిపిస్తోంది. చాలా ప్రాంతాలు నిర్మానుష్యం అవుతున్నాయి. ఇక జాతీయ రహదారులపై వాహనాలు పరుగులు పెడుతూ కనిపించాయి. టోల్ ప్లాజాల వద్ద కిలోమీటర్ల మేర బారులు తీరుతున్నాయి వాహనాలు. అయితే ఈ ప్రయాణాల వేళ అప్రమత్తంగా ఉండాలని అధికారులు కీలక సూచనలు చేస్తున్నారు.పేరుకే రాష్ట్ర విభజన కానీ హైదరాబాదులో ఉండేది సీమాంధ్రులే. ప్రస్తుతం సంక్రాంతికి వారంతా సొంత గ్రామాలకు రావడంతో హైదరాబాద్ నగరం దాదాపు ఖాళీ అవుతోంది. ఎక్కువమంది సొంత వాహనాల్లో బయలుదేరడంతో హైదరాబాద్ ? విజయవాడ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జాం అవుతోంది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోతున్నాయి. పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలు బారులు తీరాయి. నల్గొండ జిల్లా కొర్లపహాడ్ టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ ఎక్కువగా మారింది. ప్రధానంగా యాదాద్రి భువనగిరి(జిల్లా పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. ప్రధానంగా హైదరాబాద్ నుంచి ఏపీ వైపు వస్తున్న మార్గంలోనే వాహనాలు బారులు తీరడం విశేషం.తెలంగాణ ప్రజల సైతం సంక్రాంతిక తమ సొంత గ్రామాలకు వెళ్తున్నారు. దీంతో జూబ్లీ బస్టాండ్ కూడా ప్రయాణికులతో రద్దీగా మారింది. మరోవైపు హైదరాబాదు నుండి ఒక్కరోజులోనే దాదాపు 70 వేల వాహనాలు ఇతర ప్రాంతాలకు వెళ్లాయి. ముఖ్యంగా ఏపీ వైపే వాహనాలు దూసుకెళ్తున్నాయి. పంతంగి టోల్ ప్లాజా వద్ద 16 బూతులకు గాను 10 బూతులు ఏపీ వైపు.. ఆరు బూతులను హైదరాబాద్ వైపు తెరిచి ఉంచారు. నల్గొండ జిల్లా కొర్లపాడు టోల్ ప్లాజా వద్ద 12 బూతులలో ఏడు ఏపీ వైపు.. ఐదు హైదరాబాదు వైపు తెరిచారు. ప్రయాణాలు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు అలర్ట్ చేశారు. రోడ్ల విస్తరణ జరుగుతున్న పరిస్థితి దృష్ట్యా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు.మరోవైపు సంక్రాంతి వాహనాల దృష్ట్యా ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. మల్కాపురం నుంచి ఏపీలోని నందిగామ వరకు 17 బ్లాక్ స్పాట్లను గుర్తించారు.

అక్కడ రోడ్ల మరమ్మత్తు పనులు చేస్తున్నారు. వాహనదారులు నెమ్మదిగా వెళ్లాలని నేషనల్ హైవే అధికారులు సూచిస్తున్నారు. టోల్ ప్లాజా వద్ద మూడు సెకన్ల కంటే ఎక్కువగా వాహనాలు నిలిచిపోకుండా నిర్వాహకులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఫాస్టాగులో ఇబ్బందులు తలెత్తితే వెంటనే హ్యాండ్ మిషన్ గన్నులతో చెల్లింపులు పూర్తి చేసేలా చేస్తున్నారు. మొత్తానికైతే హైదరాబాదు నుంచి ఏపీ వైపు వాహనాలు దూసుకెళ్తుండడంతో.. జాతీయ రహదారి హారన్ల మోతతో హోరెత్తుతోంది.



## చేసిన పాపం... వెంటాడింది

**నల్గొండ, జనవరి 13, పెన్ పవర్:** నల్గొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ గంజి కవితపై వేటు.. అక్రమాలు, వసూళ్ల ఆరోపణలతో డీజీపీ ఆఫీస్‌కు అటాచ్ చేశారు. ఏడేళ్ల క్రితం నల్గొండ జిల్లాలో డీఎస్పీగా చేరారు గంజి కవిత. ఇప్పటివరకు ఎస్పీగా పనిచేసిన ఆమెపై ఈ మధ్య కాలంలో తీవ్ర స్థాయిలో ఫిర్యాదులు వెల్లువెత్తాయి.ఇంటెలిజెన్స్ ఎస్పీగా ఉన్న ఆమె..అక్రమాల కోసం తన ఇంటెలిజెన్స్‌ను వాడి.. అడ్డంగా బుక్కయ్యారు. పోలీస్ నిఘా విభాగం జిల్లా ఎస్పీగా పనిచేస్తూ గాడి తప్పిన నల్గొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీపై ఉన్నతాధికారులు వేటు వేశారు. ఇంటెలిజెన్స్ విధుల నుంచి తప్పించి డీజీపీ ఆఫీస్‌కు అటాచ్ చేశారు. రాష్ట్రంలోని కీలకమైన జిల్లాను పర్యవేక్షించే బాధ్యతల్లో ఉన్న ఆమె అడ్డూ అదుపు లేకుండా అక్రమ వసూళ్ల దందా చేయడం వల్లే వేటు వేసినట్లు ఉన్నతాధికారులు చెబుతున్నమాట.ఏడేళ్ల క్రితం నల్గొండ జిల్లాలో డీఎస్పీగా చేరారు గంజి కవిత. ఇప్పటివరకు ఎస్పీగా పనిచేసిన ఆమెపై ఈ మధ్య కాలంలో తీవ్ర స్థాయిలో ఫిర్యాదులు వెల్లువెత్తాయి. తన సిబ్బందితో పాటు కిందిస్థాయి అధికారుల నుంచి అప్పులు, చేబదులు తీసుకోవడం.. తిరిగివ్వమంటే ఇంటెలిజెన్స్ నివేదికల పేరుతో బెదిరించినట్లు ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లిందట. నాగర్ కర్నూర్ జిల్లా మన్ననూరు దగ్గర ఆమె పెద్ద హోటల్‌ను నిర్మించారని అంటున్నారు. ఆ హోటల్‌కు వంట సరకుల సరఫరాలో సిబ్బందికి ఇండెంట్లు ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. తన ఇంట్లో జరిగిన వేడుకలకు బహుమతులు తీసుకురావాలంటూ కిందిస్థాయి సిబ్బందికి హుకుం జారీ చేయడం కూడా పోలీస్ అధికారుల్లో వ్యతిరేకత వ్యక్తం అవడానికి కారణమైందట.

ఆమె వసూళ్ల దందాపై సొంత శాఖ సిబ్బందే ఉన్నతాధికారులకు లేఖ రాశారు. కవిత అక్రమాలపై బాధితులు 9 పేజీల లేఖను విడుదల చేశారు. ఇంటెలిజెన్స్ విభాగంలో పోస్టింగ్‌ల కోసం లంచం వసూలు చేసినట్లు ఆరోపించారు. వివిధ సందర్భాల్లో క్లియరెన్స్ సర్టిఫికెట్ కోసం భారీగా వసూళ్లు చేశారట. అంతే కాకుండా సిబ్బందితో అధిక వడ్డీ, రియల్ ఎస్టేట్ వ్యాపారులు కూడా చేయించినట్లు లేఖలో తెలిపారు. ఆ లెటర్ ఆధారంగా విచారణ చేపట్టి..15 రోజులుగా కవిత అక్రమాలపై ఫోకస్ పెట్టిన రాష్ట్ర ఇంటెలిజెన్స్ నిఘా విభాగం.. గంజి కవిత అడ్డగోలు వ్యవహారంపై కొన్ని వివరాలు బయటికి తీసినట్లు ప్రచారం జరుగుతోంది.నల్గొండ జిల్లా ఇంటెలిజెన్స్ అధికారిగా గంజి కవిత ఏడేళ్లు పనిచేశారు. ఈ ఏడేళ్లలో ఆమె రేషన్, గుట్కా మాఫియాల నుంచి భారీగా ఆమె వసూళ్లు చేసినట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. గతంలో ఇంటిలిజెన్స్‌లో చేసినవారితో షాడో టీమ్ ఏర్పాటు చేసుకున్న కవిత..ఓ ఏఎస్పీ, ఒక డీఎస్పీ, ఒక సీఐ, పలువురు ఎస్సైలు, కానిస్టేబుళ్లతో కవిత ఈ దందా నడిచిపించినట్లు ప్రచారం జరుగుతోంది. కవిత అక్రమాల్లో ఒక ఎస్ఐ, ముగ్గురు కానిస్టేబుళ్లు, ఒక హెడ్ కానిస్టేబుల్ పాలు పంచుకున్నట్లు పోలీస్ శాఖలో ఇన్ సైడ్ టాక్. దీంతో ఆమె షాడో టీంపైనా విచారణ కొనసాగుతోందట. సమగ్ర విచారణ తర్వాత కవితను సస్పెండ్ చేయడంతో పాటు ఆమె షాడో టీమ్‌లో ఉన్నవారిపైనా వేటు వేసే యోచనలో ఉన్నతాధికారులు ఉన్నట్లు తెలుస్తోంది.అయితే ప్రాథమిక విచారణలోనే ఎస్పీ కవిత అక్రమాల చిట్టా ఉన్నతాధికారులను నివ్వెర పరుస్తుందట. 7 ఏళ్లుగా జిల్లాలో డీఎస్పీ, ఏఎస్పీ, ఎస్పీ హోదాలో నిఘా విభాగం అధిపతిగా పనిచేసిన ఆమె..సొంత శాఖ సిబ్బందిని కూడా వదలకపోవడం చర్చకు దారి తీసింది. గత ఇంటిలిజెన్స్ చీఫ్ సపోర్ట్ ఉండటంతో జిల్లా ఎస్పీలను కూడా లెక్కచేయకుండా కవిత అక్రమ వసూళ్లు చేసుకుంటూ పోయారని పోలీస్ శాఖలో గుసగుసలు వినిపిస్తున్నాయి. పలు సందర్భాల్లో ఆమె స్పెషల్ బ్రాంచ్ నివేదికలకు విరుద్ధంగా ఇంటిలిజెన్స్ నివేదికలు పంపేవారని..కవిత కావాలనే రిపోర్ట్‌లు మార్చి పంపినట్టు అధికారులు నిర్ధారించారట.అందరి మీద నిఘా పెట్టి యాక్షన్ తీసుకోవాల్సిన ఆఫీసర్..సొంత శాఖ సిబ్బంది లేఖతో కార్నర్ అయిపోవడం ఆసక్తికర చర్చకు దారి తీస్తోంది. అంతేకాదు ఆమె ఇంటెలిజెన్స్ విభాగంగా ఎస్పీగా ఉండగానే..రాష్ట్ర ఇంటెలిజెన్స్ టీమ్ కవిత అక్రమాలపై నిఘా పెట్టడం మరింత సినిమాటిక్‌గా మారిందిఈ నేపథ్యంలో ఎస్పీ కవితపై వేటు పడింది. పూర్తిస్థాయి విచారణ తర్వాత ఏం జరగబోతుందనేది ఉత్కంఠ రేపుతోంది. ఎస్పీ కవిత వరకే చర్యలు ఉంటాయా లేక..ఆమె షాడో టీమ్ చిట్టా కూడా బయటికి తీస్తారా అన్నది చర్చనీయాంశంగా మారింది. కవితతో కలిసి అక్రమాలకు పాల్పడిన అధికారులను బదిలీలు, అటాచ్‌మెట్లను సరిపెడుతారా లేక సస్పెండ్ చేస్తారా అన్నది కూడా ఇంట్రెస్టింగ్ పాయింట్‌గా మారింది. చూడాలి మరి ఇంటెలిజెన్స్ ఎస్పీ కవిత నిఘా చిత్రాలు ఇంకేమేం ఉన్నాయో.

# పల్లె పోరుకు అంతా రెడీ

**వరంగల్, జనవరి 13, ( పెన్ పవర్:** రాష్ట్రంలో గ్రామ పంచాయితీ ఎన్నికలు ఎప్పుడైనా ఉండవచ్చనే సం కేతాలు ఉండటంతో అధికార యంత్రాంగం ముం దస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఓటర్ల జాబితాను గ్రామాలు, వా ర్డుల వారీగా సిద్ధం చేయగా, తాజాగా కొత్త పేర్ల ను వార్డుల వారీగా సేకరిస్తున్నారు. గత ఏడాది ఫి బ్రవరి 1వ తేదీతో పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. ఆ తర్వాత సార్వత్రిక ఎన్నికలు రావడంతో పంచాయతీ ఎన్నికలు వాయిదా పడ్డాయి. పంచాయతీ పాలకవర్గం గడువు ముగిసి 11 నెలలు పూర్తయినా వివిధ కారణాల వల్ల ఇప్పటివరకు ఎన్నికలు జరుగలేదు. త్వరలో పంచాయితీ ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్దం గా ఉండేలా యంత్రాంగం ముందస్తు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. ఒకపక్క అధికార యంత్రాంగం స్థానిక సమరానికి సన్నద్ధమవుతుండగా, మరోవైపు పార్టీలు సైతం వ్యూహాలను పదును పెడుతున్నాయి.

రాబోయే పంచాయతీ ఎన్నికలకు గ్రామస్థాయి నుంచి పార్టీ శ్రేణులను సమాయత్తం చేసేందుకు ఆయా రాజకీయ పార్టీలు ప్రణాళికలు సిద్దం చేసుకుంటున్నారు. జిల్లాలవారీగా పార్టీ పరిస్థితులను సమీక్షించి అన్ని జిల్లాల్లో పూర్తి స్థాయి పట్టు సాధించేందుకు వ్యూహాలను సిద్ధం చేసుకున్నాయి. పార్టీ కేడర్‌లో ఉత్సాహం నింపేందుకు జిల్లాలవారీగా ఆయా పార్టీల అగ్రనేతలు సమావేశాలు నిర్వహిస్తున్నారు. అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉండే విధంగా ఆయా పార్టీల నేతలు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. వీటితోపాటు ఎక్స్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్,వాట్సాప్ వంటి సోషల్ మీడియా ద్వారా పార్టీకి సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా పార్టీల వ్యవహారాలలో ఇప్పటివరకు కొనసాగుతున్న విధానాలను సమీక్షించుకుని అవసరమైన అంశాలలో కొన్ని మార్పులు చేయనున్నట్లు తెలిసింది. ప్రధానంగా మూసపద్ధతికి స్వస్తి పలికి ఆధునిక విధానాలను అందుబాటులోకి తీసుకువచ్చే విషయంపై కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.ఆశావహులు స్థానికంగా అందుబాటులో ఉన్న కళాకారులు, పాటల రచయితలతో తమ పేర్లపై పాటలు రాయించుకుంటున్నారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన ప్రచార వ్యూహాలపై ఇప్పటి నుంచే సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే గాంధీ భవన్‌లో కాంగ్రెస్ ముఖ్యనేతలు, మంత్రులలో కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. మంత్రులు జిల్లాల వారీగా బాధ్యత తీసుకుని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని చెప్పారు. అలాగే సిట్టింగ్ ఎంఎల్ఎలు ఉన్నచోట ఒక విధంగా, ప్రతిపక్ష ఎంఎల్ఎలు ఉన్నచోట మరో విధమైన వ్యూహాలు అనుసరించి సాధ్యమైనంత ఎక్కువ స్థానాలు గెలవాలని తెలిపారు. ఏడాది పాలనలో కాంగ్రెస్ అందించిన సంక్షేమ ఫలాలు ప్రజలకు వివరించాలని సూచించారు. అలాగే బిఆర్ఎస్ తమ పార్టీ శ్రేణులను స్థానిక సమరానికి సిద్ధం చేస్తున్నది. ఏడాది కాంగ్రెస్ పాలనలో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ఎక్కువ స్థానాలు గెలిచేందుకు బిఆర్ఎస్ అధిష్టానం వ్యూహాలు సిద్ధం చేసుకుంటుంది.

రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించడమే తరువాయి.. ఎన్నికల రంగంలోకి దూకేందుకు స్థానిక నాయకులు సిద్ధంగా ఉన్నారు. సర్పంచ్, ఎంపిటిసి ఎన్నికల్లో పోటీ చేయాలనే ఔత్సాహికులు తమ వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నారు. గ్రామాల్లో మళ్లీ రాజకీయం ఊపందుకోనుంది. ఒకవైపు ప్రజల్లో ఉంటూ, వారి సమస్యల

పరిష్కారానికి నాయకులు, యువకులు చొరవ చూపుతున్నారు. గ్రామాలలో మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాలు, యువజన సంఘాలతో నిత్యం సమావేశమవుతున్నారు. గ్రామంలో ముఖ్య నాయకులు, పెద్దలను కలుస్తూ వారి ఆశీస్సులు పొందే ప్రయత్నం చేస్తున్నారు. పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో పోటీకి యువత ఉత్సహం చూపుతోంది. ముఖ్యంగా మొదట జరిగే సర్పంచ్ ఎన్నికలపై ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు. ఆయా పార్టీల్లోని నాయకులు, కార్యకర్తలు, ఏ పార్టీలో సభ్యత్వం లేని వారు కూడా ఆయా పార్టీల మద్దతు కూడగట్టి పోటీచేయాలనే ఆసక్తితో ఉన్నారు.

## ట్రాఫిక్ పోలీసు స్టేషన్ భోగి వేడుకలు

**ఉప్పల్: పెన్ పవర్:** పోలీస్ స్టేషనే మా ఇల్లు కాబట్టి మేము బోగి పండగను పోలీస్ స్టేషన్లోనే చేసుకుంటున్నామని ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి తెలిపారు. ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ట్రాఫిక్ పోలీసులు అందరూ కలిసి భోగి మంటలు వేసి భోగి పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి మాట్లాడుతూ ప్రజలందరి కష్టాలు భోగిమంటల్లో కాళి పోయి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు.రాష్ట్ర ప్రజలందరికీ భోగి సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ ట్రాఫిక్ రూల్స్ ను పాటించి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.



# ట్రేడ్ లైసెన్సుల మాఫియా

**హైదరాబాద్, జనవరి 13 పెన్ పవర్: :** కంచే చేను మేసిన చందంగా సర్కిళ్లలో అధికారులు ట్రేడ్ లైసెన్స్‌ల వెరిఫికేషన్‌లో పలు అక్రమాలు, అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. జీహెచ్ఎంసీ ప్రధాన ఆర్థిక వనరుల్లో ఒకటైన ట్రేడ్ లైసెన్సులను వెరిఫికేషన్ చేస్తే కొంత మేరకు ఆదాయం సమకూరుతుందని భావించి కమిషనర్ వెరిఫికేషన్ ఆదేశాలు జారీ చేశారు. అయితే కొందరు అవినీతి అధికారులకు వరంగా మారినట్లు కూడా విమర్శలున్నాయి.జీహెచ్ఎంసీ పరిధిలోని 30 సర్కిల్స్‌లో ఉన్న సుమారు రెండు లక్షల 49 వేల 522 ట్రేడ్ లైసెన్సులను మరోసారి సర్కిళ్ల వారీగా వెరిఫికేషన్ చేయాలని కమిషనర్ జారీ చేసిన ఆదేశాల మేరకు దాదాపు అన్ని సర్కిళ్లలో గడిచిన పదిహేను రోజులుగా వెరిఫికేషన్ కొనసాగుతుంది. అన్ని సర్కిళ్లలోనున్న ట్రేడ్ లైసెన్స్‌లలో అత్యధికంగా 34 వేల 137 ట్రేడ్ లైసెన్స్‌లు గోషామహాల్ సర్కిల్‌లో ఉండగా, అత్యల్పంగా చాంద్రాయణగుట్టలో 2451 ఉన్నట్లు సమాచారం. ఈ ట్రేడ్ లైసెన్స్‌లకు సంబంధించి కొనసాగుతున్న వ్యాపారాలు తీసుకున్న లైసెన్స్ ప్రకారమే కొనసాగుతున్నాయా? అదనంగా వ్యాపార లావాదేవీలు ఏమైనా జరుగుతున్నాయా? అన్న కోణాల్లో ఈ వెరిఫికేషన్ కొనసాగుతున్నట్లు సమాచారం. ఏండ్ల కింద తీసుకున్న ట్రేడ్ లైసెన్సులకు సంబంధించి కొనసాగుతున్న వ్యాపారాలు నేడు ఒకటి నుంచి రెండు, మూడు మలిగీలకు, అంతస్తులకు విస్తరించిన

వాటిని తాజాగా అప్ డేట్ చేస్తే కొంత మేరకైనా బల్దియాకు లాభం చేకూరుతుందని అధికారులు భావించగా, స్వామి కార్యం స్వకార్యం అన్న చందంగా కొందరు అధికారులు సర్కిళ్లలో ట్రేడ్ లైసెన్స్‌ల దందాలను కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా వ్యాపారస్తుల నుంచి బేరసారాలు కుదుర్చుకుని పాత లైసెన్సుల ఫీజులనే కొనసాగిస్తూ జీహెచ్ఎంసీ ఖజానాకు రావాల్సిన నిధులను దారి మళ్లిస్తున్నట్లు ఆరోపణలున్నాయి.ఏళ్ల క్రితం జారీ చేసిన ట్రేడ్ లైసెన్స్‌లను ప్రస్తుత క్షేత్ర స్థాయి పరిస్థితులకు అనుగుణంగా అప్‌డేట్ చేసేందుకు కొందరు కార్పొరేషన్ ఉద్యోగులు నిజాయితీగా విధులు నిర్వహిస్తుండటంతో.. కొందరు డిప్యూటీ కమిషనర్లు, మెడికల్ ఆఫీసర్లు అడ్డుపడుతున్నట్లు సిబ్బంది బాహాటంగానే చెబుతున్నారు. వ్యాపారస్తుల నుంచి బేరసారాలు కుదుర్చుకుని పాత ట్రేడ్ లైసెన్స్ కొనసాగించేలా

డిప్యూటీ కమిషనర్లు, మెడికల్ ఆఫీసర్లు వారికి సహకరిస్తున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. ఈ క్రమంలో అధికారుల అవకతవకలను ప్రశ్నిస్తున్న శానిటరీ జవాన్, లైజనింగ్ ఆఫీసర్లకు కారణం లేకుండానే నోటీసులు జారీ చేసి వేధింపులకు గురి చేస్తున్నట్లు సమాచారం. ఇలాంటి పరిణామాలు ఇటీవలే ఖైరతాబాద్, మెహిదీపట్నం, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, సికింద్రాబాద్ సర్కిళ్లలో చోటుచేసుకున్నట్లు వినికిడి. ఈ వ్యవహారంపై నోటీసులు స్వీకరించిన కొందరు ఉద్యోగులతో పాటు మరి కొందరు యూనియన్ నేతలు సంక్రాంతి పండుగ తర్వాత కమిషనర్ వద్ద పంచాయతీ పెట్టేందుకు సిద్దమవుతున్నట్లు తెలిసింది

## మందా జగన్నాధం కు కేటీఆర్ నివాలులు

**హైదరాబాద్: పెన్ పవర్:** చంపాపేటలో మాజీ ఎంపీ మందా జగన్నాథం భౌతికకాయానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులర్పించారు. అయన కుటుంబ సభ్యులను ఓదార్చారు.కేటీఆర్ మాట్లాడుతూ జగన్నాథం ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. మంద జగన్నాథం మరణంతో తెలంగాణ ఒక సీనియ ర్ రాజకీయవేత్తను కోల్పోయింది. పాలమూరు జిల్లా రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. నాలుగు సార్లు ఎంపీ గా అయన అందించిన సేవలు చిరస్మరణీయం. వివాదరహితుడు సౌమ్యుడు మందా జగన్నాథం . తెలంగాణ మేలు కోరుకున్న వ్యక్తి. మహబూబ్ నగర్ అభివృద్ధి కాంక్షించిన వ్యక్తి జగన్నాథం. ఆయనను కోల్పోవడం చాలా బాధాకరమైన కేటీఆర్ అన్నారు.

# మందా జగన్నాథానికి కన్నీటి వీడ్కోలు

**హైదరాబాద్, జనవరి 13, పెన్ పవర్: :** నాగర్ కర్నూల్ మాజీ పార్లమెంటు సభ్యులు మందా జగన్నం కన్నుమూశారు. గత కొద్దిరోజులు అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. నాలుగు సార్లు నాగర్ కర్నూల్ ఎంపీగా మందా జగన్నాథం ప్రాతినిథ్యం వహించారు. 1996లో ఆయన తొలిసారిగా టీడీపీ తరపున నాగర్‌కర్నూల్ ఎంపీగా విజయం సాధించారు. 1999, 2004లో జరిగిన ఎన్నికల్లో తెలుగు దేశం టికెట్‌పై విజయం సాధించారు. ఆతర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన 2009 ఎన్నికల్లో అదే నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలుపొందారు. 2014లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆ ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో అవకాశం దక్కలేదు. ఈ నేపథ్యంలో 2022, జూలై 1న ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా అప్పటి సీఎం కేసీఆర్ ఆయనను నియమించారు. 2023 నవంబర్ 17న బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే నాగర్‌కర్నూల్ టికెట్ దక్కకపోవడంతో బీఎస్పీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనకు ఇద్దరు కొడుకులు, ఒక కూతురు. పెద్ద కుమార్తె ? మంద పల్లవి. మెడికల్ కోర్సు ఓ.ూ ప్రసూతి, గైనకాలజీ (లేడీస్ స్పెషలిస్ట్) లో ప్రభుత్వంలో పని చేస్తున్నారు. పెద్ద కొడుకు మంద శ్రీనాథ్ బీటెక్ (మెకానికల్ ఇంజనీర్) చదివారు సోషల్ వర్కర్ గా వున్నారు. చిన్న కొడుకు మంద విశ్వనాథ్ ఓఃూ చదివి తన వృత్తిలో కొనసాగుతున్నారు. తండ్రి మంద పుల్లయ్య, తల్లి మంద సవరమ్మ. తండ్రి పుల్లయ్య నాగార్జున సాగర్‌లోని పైలాన్ కాలనీలో మెకానికల్ విభాగంలో వాచ్‌మెన్‌గా పనిచేసినారు. తల్లి సవరమ్మ నాగార్జున సాగర్‌లోని హిల్‌కాలనీలో ఆఫీస్ అటెండెంట్‌గా పనిచేశారు. నాగార్జున సాగర్‌లోని హిల్‌కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో 2వ తరగతి నుంచి 4వ తరగతి వరకు చదివారు.

6 నుంచి 8వ తరగతి వరకు నాగార్జున సాగర్‌లోని హిల్‌కాలనీలోని హైస్కూల్‌లో చదివారు. 9, 10వ తరగతులను వరంగల్ జిల్లా సంగంలోని జిఖఉూల్‌లో కొనసాగించారు. వికారాబాద్‌లోని జెడ్‌పి హైస్కూల్‌లో ఉూఅ పూర్తి చేశారు. ఆ తర్వాత హైదరాబాద్ నిజాం కళాశాలలో ఖజఅ చదివారు. ఆ తర్వాత ఓఃూ కోర్సులో హైదరాబాద్‌లోని ఉస్మానియా మెడికల్ కాలేజీలో చేరారు. తర్వాత ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎంఎస్‌డిఎల్‌ఓ, ఇఎన్‌టి స్పెషలిస్ట్ సర్జన్ కోర్సు చేశారు. సూర్యాపేటలోని సివిల్ హాస్పిటల్‌లో అసిస్టెంట్ సర్జన్‌గా ప్రాక్టీస్ ప్రారంభించారు. 8వ ఃఔ ంఖూఖలో పోలీస్ మెడికల్ ఆఫీసర్‌గా పనిచేశారు. సికింద్రాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో, హైదరాబాద్‌లోని ఈఎన్‌టీ ఆస్పత్రిలో ఈఎన్‌టీ సర్జన్‌గా పనిచేశారు. పాఠశాలలో చదువుతున్న రోజుల్లో ప్రతిరోజూ సాయంత్రం క్లబ్ హిల్ కాలనీలో టెన్నిస్ బాల్ పికప్ బాయ్‌గా పనిచేశారు మంద జగన్నాథం. పేద కుటుంబానికి చెందిన జగన్నాథం పాఠశాల ఖర్చులకు వేసవి సెలవుల్లో నాగార్జున సాగర్ డ్యామ్‌లోని చీఫ్ ఇంజనీర్ కార్యాలయంలో వాటర్ బాయ్‌గా పనిచేశారు. కొన్నిసార్లు వేసవి సెలవుల్లో రోజుకు 0.50 పైసల స్వల్ప రోజువారీ కూలీకి నాగార్జున సాగర్ నిర్మాణ స్థలంలో కూలీగా పని చేశారు. కానీ చదువులకు, తరగతిలో ర్యాంకింగ్‌లకు ఆటంకం కలిగించలేదు మంద జగన్నాథం. తరగతిలో ఎల్లప్పుడూ టాప్ స్కోరర్‌గా నిలిచారు.

**రాజకీయ రంగ ప్రవేశం:-**

1996లో నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు తెలుగు దేశం పార్టీలో చేరిన మంద జగన్నాథం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పార్లమెంట్ (లోక్‌సభ) సభ్యునిగా పోటీ చేసి తొలిసారిగా ఎన్నికయ్యారు. నాగర్‌కర్నూల్ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి వరుసగా

4 సార్లు ఎంపీగా (లోక్‌సభ) ఎన్నికయ్యారు. 1996 ? 11వ లోక్‌సభకు (టిడిపి) ఎన్నికయ్యారు. 1999 ? 13వ లోక్‌సభకు తిరిగి ఎన్నికయ్యారు (2వ పర్యాయం) (ంఆఖ) 2004 ? 14వ లోక్‌సభకు (3వసారి) తిరిగి ఎన్నికయ్యారు (ంఆఖ) 2009 ? 15వ లోక్‌సభకు (4వ పర్యాయం) తిరిగి ఎన్నికయ్యారు (కాంగ్రెస్) 2014 ? ఀఖీూ పార్టీ నుండి పోటీ చేసి కార్ గుర్తు లో పోలిక ఉన్నటువంటి స్వతంత్ర అభ్యర్థి వల్ల సల్ప మెజారిటీతో ఓడిపోయారు.. 2018 ? న్యూఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అధికార ప్రతినిధిగా కేబినెట్ హోదాలో నామినేట్ అయ్యారు. (9 జూన్ 2018 ? 8 జూన్ 2019)

# క్రౌడ్ ఫండింగ్ తో అతిషీ క్యాంపెయిన్



**న్యూఢిల్లీ, జనవరి 13, పెన్ పవర్:** పోలింగ్ గడువు సమీపిస్తుండడంతో దేశ రాజధానిలో అసెంబ్లీ ఎన్నికల వేడి తారాస్థాయికి చేరుకుంటోంది. అన్ని పార్టీలు ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతున్నాయి. ప్రధాన పోటీ అధికార ఆమ్ ఆద్మీ పార్టీ, ప్రతిపక్ష భారతీయ జనతా పార్టీ మధ్యే ఉంది. కాంగ్రెస్ కూడా ఒంటరిగా బరిలోకి దిగడంతో త్రిముఖ పోటీ తలెత్తడం ఖాయం. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5న జరుగుతాయని తెలిసిందే. అదే నెల 8న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఈ నెల 10న గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయబడింది. ఆ రోజు నుంచి నామినేషన్లు దాఖలు చేయవచ్చు. అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేయడానికి ఈ నెల 17 చివరి తేదీ. ఈ పరిస్థితుల మధ్య ముఖ్యమంత్రి అతిషి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల ప్రచార ఖర్చుల కోసం ఆమె కొత్త కాన్సెప్ట్‌తో ముందుకు వచ్చారు. క్రౌడ్ ఫండింగ్ ద్వారా నిధులు సేకరించాలని ఆమె నిర్ణయించింది. ఆమె ఈ ఉదయం తన నియోజకవర్గంలో క్రౌడ్ ఫండింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషికి క్రౌడ్ ఫండింగ్ కింద కేవలం 4 గంటల్లోనే 11 లక్షల రూపాయలకు పైగా విరాళాలు అందాయి. 190 మంది అతిషికి రూ.11 లక్షల 2 వేల 606 విరాళంగా ఇచ్చారు. అతిషి ఉదయం 10 గంటలకు క్రౌడ్ ఫండింగ్ కోసం విజ్ఞప్తి చేశారు. కల్కాజీ నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి అతిషి రూ.40 లక్షల క్రౌడ్ ఫండింగ్ కోసం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి నాకు డబ్బు అవసరమని అతిషి చెప్పింది. ఎన్నికల్లో పోటీ చేయడానికి నాకు రూ.40 లక్షలు కావాలి. నా క్రౌడ్ ఫండింగ్ ప్రచారానికి మద్దతు ఇవ్వండి. మేము పారిశ్రామికవేత్తల నుండి విరాళాలు తీసుకోబోమని అతిషి చెప్పారు. మేము ప్రజల నుండి వచ్చే విరాళాలతో ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించారు. అతిషి జీబిష్త్రతిబష్త్రతి. జీజీఎజీజీటఎతిజూజీతీబిఎ. నీతీణ అనే లింక్‌ను విడుదల చేస్తూ.. ఒక నాయకుడు ప్రజా విరాళాలతో ఎన్నికల్లో పోటీ చేస్తే, ఏర్పడిన ప్రభుత్వం అతని కోసం పనిచేస్తుందని, అతను పారిశ్రామికవేత్తల నుండి డబ్బు తీసుకొని పోటీ చేస్తే, అది అతనికి పని చేస్తుందని అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఏర్పడినప్పటి నుండి ఢిల్లీలోని సామాన్య ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీకి మద్దతు ఇవ్వడానికి, ఎన్నికల్లో పోటీ చేయడానికి విరాళాలు ఇచ్చారని అతిషి విలేకరుల సమావేశంలో అన్నారు. 2013లో కూడా ప్రజలు ఎన్నికల్లో చిన్న చిన్న విరాళాలు ఇచ్చారు. 2013లో తను మొదటి ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు ఇంటింటికి వెళ్ళానన్నారు. ప్రజలు అప్పుడు 10 రూపాయలు, 50 రూపాయలు, 100 రూపాయల ఇచ్చిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ నిజాయితీగల రాజకీయాలు పెద్ద వ్యాపారవేత్తల నుండి విరాళాలు తీసుకోకపోవడం వల్లే సాధ్యమయ్యాయని ఆయన అన్నారు. వ్యాపారవేత్తల నుండి డబ్బు తీసుకున్న పార్టీలు, ఆ తర్వాత వారి ప్రభుత్వాలు వ్యాపారవేత్తల కోసం పనిచేస్తాయన్నారు. బిజెపి జాబితాకు సంబంధించి రెండు విషయాలు వెలుగులోకి వస్తున్నాయని అతిషి అన్నారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి బిజెపికి అభ్యర్థి లేరు. లేకపోతే ఎందుకు అంత సమయం తీసుకుంటుంది. బిజెపి సీనియర్ నాయకులు ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా లేరని వినిపిస్తోందన్నారు.

# రేవంత్ సర్వే...



**హైదరాబాద్, జనవరి 13, పెన్ పవర్:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పదేళ్ల తర్వాత గతేడాది అధికారంలోకి వచ్చింది. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అనేక హామీలు హస్తం పార్టీని అధికారంలోకి తెచ్చాయి. 2023, డిసెంబర్ 7న రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. 2024, డిసెంబర్ 7 నాటికి ఏడాది పాలన పూర్తయింది. ఈ ఏడాదిలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన కొన్ని హామీలు నెరవేర్చారు. అనేక హామీలు పెండింగ్‌లోనే ఉన్నాయ. ఈ ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఏడాది పాలనతోపాటు మంత్రులు, ఎమ్మెల్యేల పనితీరుపై సీఎం రేవంత్‌రెడ్డి సర్వే చేయించారు. ఈ సర్వేలో బీజేపీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతోపాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపైనా ప్రజలు అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. సర్వేలో షాకింగ్ ఫలితాలు వచ్చినట్లు సమాచారం. ఎన్నికలు జరిగి ఏడాది పూర్తయిన నేపథ్యంలో తెలంగాణలోని అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, మరో విపక్ష పార్టీ బీజేపీ గురించి ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకునేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, పార్టీ వ్యూహకర్త సునీల్ కనుగోలు పలు సర్వేలు జరిపినట్లు సమాచారం. నియోజకవర్గాల వారీగా పార్టీల బలాబలాలు, అక్కడి సిటిటంగ్ ఎమ్మెల్యేల పనితీరుపై ఈ సందర్భంగా ఆరా తీసినట్లు తెలిసింది. ఎమ్మెల్యేల గ్రాఫ్ తగ్గిందా? పెరిగిందా? తగ్గితే ఎందుకు తగ్గింది..సిట్టింగ్ ఎమ్మెల్యే గురించి ప్రజలు ఏమనుకుంటున్నారు.. ఎమ్మెల్యే ప్రజలకు ఏమేరకు అందుబాటులో ఉంటున్నారు. అనే వివరాలు ఆరా తీసినట్లు తెలిసింది. సర్వే రిపోర్టు ఆధారంగా క్షేత్రస్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేయడంపై సీఎం దృష్టిపెట్టినట్లు సమాచారం. సీఎం సర్వేలో తెలంగాణలో బీజేపీ గ్రాఫ్ గణనీయంగా పడిపోయినట్లు తెలిసింది. ఏడు నెలల క్రితం జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ 8 ఎంపీ స్థానాలు గెలిచింది. దీంతో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం కమలం పార్టీ అని అంతా భావించారు. కానీ, ఆ పార్టీ నాయకులు ప్రెస్‌మీట్‌లకే పరిమితం అవుతున్నారు. ఈ నేపథ్యంలో సీఎం నిర్వహించిన సర్వేలో బీజేపీ గ్రాఫ్ గణనీయంగా పడిపోయినట్లు వెల్లడైందని సమాచార.ం ఎంపీ ఎన్నికల్లో ఆ పార్టీ గెలిచిన 8 పార్లమెంట్‌నియోజకవర్గాల్లోనూ చాలా బలహీనంగా ఉందని తెలిసింది. కొన్నిచోట్ల ఆ పార్టీ ఉనికే లేదని ప్రజలు తెలిపినట్లు సమాచారం. ఇక 8 మంది బీజేపీ ఎమ్మెల్యేలపైనా గతంలో ఉన్న పాజిటివ్ ఇప్పుడు లేదని సర్వేలో గుర్తించినట్లు తెలుస్తోంది. ఇక సర్వేలో సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌పై ప్రజాభిప్రాయం సేకరించినట్లు తెలిసింది. ఈ సర్వేలో కేసీఆర్‌పై ఇంకా ప్రజల్లో వ్యతిరేకత తగ్గలేదని సర్వేలో గుర్తించినట్లు సమాచారం. ఇందుకు రెండు ప్రధాన కారణాలను సర్వేలో గుర్తించినట్లు తెలిసింది. పదేళ్ల బీఆర్ఎస్ పాలనను ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేకపోవడం, విపక్ష హోదాలో కేసీఆర్ ప్రజలకు దూరంగా ఉండడం కారణంగానే కేసీఆర్‌పై వ్యతిరేకత తొలగనట్లు సమాచారం. ఇక బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో ఒకరిద్దరు మినహా మిగతా ఎమ్మెల్యేల పనితీరుపై వ్యతిరేకత ఉన్నట్లు సర్వేలో తేలింది. అధికారంలో లేకపోయినా ఎమ్మెల్యే హంగు ఆర్భాటాలు తగ్గకపోవడం ఇందుకు కారణమని సమాచారం. ఇక అధికార కాంగ్రెస్ పార్టీకి 65 మంది ఎమ్మెల్యేలు ఉండగా, అందులో పది మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులపై వ్యతిరేకత ఉన్నట్లు సర్వేలో గుర్తించారు. నెగెటివ్ జాబితాలో ఉన్న ఇద్దరు మంత్రులపై వ్యతిరేకతకు వారి అనుచరులు, బంధువుల తీరే కారణమని గుర్తించారు. ఇక వ్యతిరేకత ఉన్న పది మంది ఎమ్మెల్యేలో ఇద్దరు సీనియర్లు కూడా ఉన్నట్లు సమాచారం. నియోజకవర్గాల్లో రియల్ దందాలు, సన్నిహితులు, బంధువుల పెత్తనం ప్రజలు అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. కొందరు క్యాడర్‌ను పట్టించుకోకపోవడం కూడా వ్యతిరేకతకు కారణంగా తెలుస్తోంది. పనితీరు సరిగా లేని ఎమ్మెల్యేలను విడివిడిగా పిలిచి కౌన్సెలింగ్ ఇవ్వాలని సీఎం భావిస్తున్నట్లు సమాచారం. ఇక తెలంగాణ సీఎం పనితీరుపై ప్రజలు సంతృప్తిగా ఉన్నట్లు భావిస్తున్నారని సర్వేలో తేలింది. ఏడాది పాలనలో ఆయన గ్రాఫ్ పెరిగిందని సర్వేలో వెల్లడైంది. ఆయన పబ్లిక్ మీటింగ్స్‌లో మాట్లాడే భాష తీరు మారడం మంచిదని ప్రజలు భావిస్తున్నట్లు తెలిసింది. రుణమాఫీపై సంతృప్తిగా ఉన్న రైతులు, రైతు భరోసా ఆలస్యం కావడంపై నెగెటివ్‌గా ఉన్నట్లు సమాచారం. ఆసరా పింఛన్ల పెంపు కోసం కూడా ప్రజలు ఎదురు చూస్తున్నట్లు గుర్తించారు.

## పతంగులు పంపిణీ చేసిన మల్లారెడ్డి

**మేడ్చల్: పెన్ పవర్:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బోయిన్ పల్లి లో మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి సందడి చేశారు.. బారాస నాయకుడు టింకూ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పతంగుల పంపిణీ కార్యక్రమానికి హాజరై చిన్నారులకు పతంగులను పంపిణీ చేసి పతంగులు ఎగురవేశారు. ఈ సందర్భంగా పతంగులు ఎగురవేస్తూ ఉత్సాహంగా సందడి చేశారు. తనకు సంక్రాంతి పండుగ అంటే ఎంతో ఇష్టమని ప్రతి ఏటా పతంగులు ఎగురవేస్తామని అన్నారు. ప్రతి ఒక్కరు కులమతాలకు అతీతంగా ఈ సంక్రాంతి పండుగను జరుపుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మోడీ చానెల్ తో నెలకు కోటి నుంచి 3 కోట్ల ఆదాయం

**న్యూఢిల్లీ, జనవరి 13, పెన్ పవర్:** అటు రాజకీయాల్లో.. ఇటు ఇంటర్నెట్‌లో.. ప్రధాని నరేంద్ర మోదీ ఫ్యాన్ ఫాలోయింగ్ అంతా ఇంతా కాదు. పాలిటిక్స్‌లో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే ఆయన సోషల్ మీడియాలో ఒక్క పోస్ట్ పెట్టారంటే చాలు.. కోట్లలో లైకులు, షేర్లు, కామెంట్స్ వచ్చిపడతాయి. క్షణాల్లో వైరల్‌గా మారుతుంది. ప్రపంచవ్యాప్తంగా యూట్యూబ్‌లో 20 మిలియన్లకు పైగా సబ్‌స్క్రైబార్లు ఉన్న రాజకీయ నేతగా ప్రధాని మోదీ అగ్రస్థానంలో నిలిచారు. ఆయనకంటూ అధికారిక యూట్యూబ్ ఛానెల్ ఉన్న సంగతి తెలిసిందే. ఇందులో ఆయన చేపట్టే అన్ని ప్రారంభోత్సవాలు, అధికారిక కార్యక్రమాలు, ఇంటర్వ్యూలు ప్రసారమవుతాయి. మరి ఈ ఛానెల్‌కు ఎంతమంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. ఎంత ఆదాయం వస్తుందో తెలిస్తే షాక్ అవుతారు. ప్రధాని మోదీకి ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాతో సహా వివిధ సోషల్ మీడియాలో ప్లాట్‌ఫామ్స్‌లో అకౌంట్లు ఉన్నాయి. అదేవిధంగా ఆయనకు ఓ అధికారిక యూట్యూబ్ ఛానెల్ కూడా ఉంది. ఈ ఛానల్ 2007 అక్టోబర్ 26వ తేదీన ప్రారంభించారు. ఈ ఛానెల్‌కు 26 మిలియన్లకు పైగా సబ్‌స్క్రైబర్లు ఉండగా.. ఇప్పటివరకు 29,272 వీడియోలు పోస్ట్ అయ్యాయి. ఇక ఆ వీడియోలకు మొత్తం 636 కోట్లకు పైగా వ్యూస్ వచ్చాయి. ఓ నివేదిక ప్రకారం ఈ ఛానెల్ ద్వారా ప్రధాని మోదీకి నెలకు రూ. 1.62 కోట్ల నుంచి రూ. 4.88 కోట్ల ఆదాయం వస్తోందట.

## అడ్డగోలుగా ధరణిలోకి భూములు

**మహబూబ్ నగర్, జనవరి 13, పెన్ పవర్: :** నారాయణపేట జిల్లా, కోస్గి పరిధిలోని మల్రెడ్డి పల్లె గ్రామం. ఇక్కడి దళిత రైతులు.. గ్రామ శివార్లలోని 391, 392, 376 సర్వేనెంబర్ లలో ఇనాం భూములను తాత ముత్తాతల కాలం నుండి అనుభవిస్తున్నారు. ఈ భూములు కోస్గి పట్టణానికి చెందిన కోల్కొంది లక్ష్మణ శర్మ కుటుంబ సభ్యుల నుంచి.. కామారం వెంకటేష్ మరో 10 దళిత కుటుంబాలకు అనుభవించేందుకు హక్కులు కల్పించారు. అంతేకాకుండా 1947 వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వాలు దళితులకు భూ యజమానుల దగ్గర హక్కులు కల్పించి టేనెన్సీ యాక్ట్ ప్రకారం సీలింగ్ భూములు అందజేశారు. ఆనాటి నుంచి ఈ భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాయీ దళిత కుటుంబాలు. 1996లో నాటి కోస్గి తాసిల్దార్ వీరిని భూ ప్రొటెక్టెన్సీ దారులుగా ప్రకటిస్తూ.. ఈ భూముల్ని సంబంధిత దళితులకు అప్పజెప్పారు. అంతా సజావుగా జరుగుతున్న సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వచ్చిన ధరణి పోర్టల్ వీరి పాలిట శాపంగా మారింది. ధరణి పోర్టల్ లో అనుభవదారుల కాలం తీసివేయడంతో కొందరీ భూములపై కన్నేశారు. ఈ లొసుగును ఆసరాగా చేసుకున్న బీఆర్ఎస్ నేతలు తమ భూముల్ని గతంలో ఇచ్చిన వారితో కుమ్మక్కై అమ్మకానికి సిద్ధం చేశారని బాధ పడుతున్నారు. సమస్య తలెత్తిన వెంటనే వీరంతా కలసి.. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి తమకొచ్చిన కష్టం గురించి చెప్పుకున్నారు.. ఇప్పటికి ఎన్నోసార్లు నాటి ఎమ్మెల్యే కి చెప్పినా పెద్దగా ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారీ దళిత రైతులు. సరే చూద్దాం చేద్దాం అంటూనే ఆ భూముల అమ్మకానికి ఆయనే తెర లేపాడన్నది ఈ భూముల్లో వ్యవసాయం చేసుకుని జీవిస్తున్న దళిత రైతుల ప్రధాన ఆరోపణ. ధరణి పోర్టల్ రాకతో ఈ భూమికి సంబంధించి గత యజమానులకు పట్టా పాస్ బుక్కులు వచ్చాయి. దీన్ని ఆసరాగా చేసుకుని గత ప్రభుత్వ హాయంలో మల్ రెడ్డి పల్లి కౌన్సిలర్ గా ఉన్న లింగం లక్ష్మమ్మ సోదరులు ఈ భూమిపై కన్నేశారనీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారీ వ్యవసాయదారులు. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సహకారంతోనే ధరణిలో రిజిస్ట్రేషన్ పేరు మార్పు చేసి తమ పేర్లు వచ్చేలా చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారీ దళిత రైతన్నలు. తాజాగా ఈ భూములు తమవేనంటూ లింగం లక్ష్మమ్మ సోదరులు దున్నడానికి రాగా వీరిని తమ సాయశక్తులా అడ్డుకున్నారు. ఎన్నో ఏళ్లుగా ఇదే భూమిపై ఆధారపడి తమ కుటుంబాలను పోషించుకుంటున్నామని అలాంటి భూముల్ని మా నుండి దూరం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నారు ట్రాక్టర్ తో పొలం చదును చేయడానికి వచ్చిన లింగం లక్ష్మమ్మ సోదరులను అడ్డుకున్నారీ దళిత సోదరులు. తమ ప్రాణం పోయినా సరే, భూమిని వదులుకునే ప్రసక్తే లేదని కన్నీటి పర్యంతమవుతున్నారు. ఇదంతా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ప్రోత్బలంతోనే జరుగుతోందని.. ధర్నాకు దిగారు దళితులు. భూములు వదులుకోకుంటే మీ అంతు చూస్తామంటూ లింగం సోదరులు భయపెడుతున్నారని.. ప్రభుత్వం తమకు రక్షణ కల్పించి.. తగిన న్యాయం చేయాలని దళిత రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## రైతు భరోసా గైడ్ లైన్స్ విడుదల సాగు భూములకే భరోసా..

**హైదరాబాద్, జనవరి 13, పెన్ పవర్:** తెలంగాణ రైతులు ఏడాదిగా ఎదురు చూస్తున్న రైతు భరోసా అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పరిమితితో సంబంధం లేకుండా సాగు యోగ్యమైన ప్రతీ ఎకరాకు రైతు భరోసా ఇస్తామని ప్రకటించింది. పంట వేసినా, వేయకపోయినా సాగుభూమి అయితే చాలని స్పష్టం చేసింది. సాగుభూములు కానివాటిని జాబితా తయారు చేయాలని కలెక్టర్లను ఆదేవించింది. మరోవైపు సాగుభూములకు జనవరి 26 నుంచి రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించింది. ఈ క్రమంలో తాజాగా మార్గదర్శకాలు విడుదల చేసింది. ఎవరెవరు అర్హులు అనే విషయంలో రైతులకు అవగాహన ఉండాలని ఉత్తర్వులు జారీ చేసింది. రైతులకు పెట్టుబడిసాయం అందించడం ద్వారా ఉత్పాదకత పెంచడం, ఆర్థిక స్థిరత్వాన్ని కల్పించడంతోపాటు ఆధునిక పద్ధతులు ఆచరించేందుకు అవసరమైన వనరులు సేకరించడానికి వీలు కలుగుతుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇక తాజాగా ఉత్తర్వల ప్రకారం.. గ్రామీణాభివృద్ధి, ఆహార భద్రతకు తోడ్పడడంతోపాటు గ్రాంమీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని పేర్కొంది. జనవరి 26 నుంచి రైతు భరోసా పథకం అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపింది. భూభారతి ఇప్పటి వరకు ధరణి పోర్టల్‌లో నమోదు అయిన వ్యవసాయ యోగ్యమైన భూ విస్తీర్ణం ఆధారంగా పట్టాదారులకు రైతుభరోసా సాయం అందించాలని ఉత్తర్వుల్లు పేర్కొంది. వ్యవసాయ యోగ్యం కాని భూములకు భూములకు ఎలాంటి సాయం ఇవ్వమని స్పష్టం చేసింది. ఇక తాజా ఉత్తర్వుల ప్రకారం సాగు యోగ్యమైన భూములకు, అటవీ హక్కుల చట్టం ఆర్ఓఎఫ్ఆర్ పట్టాదారులకు కూడా రైతు భరోసా అందిస్తుంది. రిజర్వు బ్యాంకు నిర్వహించే డీబీటీ పద్ధతిలో రైతుభరోసా సాయం రైతుల ఖతాల్లో జమ చేయాలని ఆదేశించింది. ఎకరాకు(రెండు పంటలకు కలిపి) రూ.12 చొప్పున సాయం అందిస్తామని పేర్కొంది. వ్యవసాయ శాఖ సంచాలకులు రైతుభరోసా పథకం అమలు చేస్తారని ఐటీ భాగస్వామిగా నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. జనవరి 26 నుంచి రైతుల ఖాతాల్లో డబ్బులు జమవుతాయని తెలిపింది. జిల్లాల్లో రైతు భరోసా పథకం అమలు, ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించి ఆయా జిల్లాల కలెక్టర్లు బాధ్యులుగా ఉంటారని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

# పండుగ పూట గోదావరిఖనిలో విషాదం

## రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకుల మృతి

**పెద్దపల్లి పెన్ పవర్:** పెద్దపల్లి జిల్లా గోదావరి ఖనిలో విషాదం జరిగింది. ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టడంతో తండ్రి, కొడుకు మృతి చెందారు. హైదరాబాద్ నుండి గోదావరిఖనికి వస్తుండగా గాంధీనగర్ లో ప్రమాదం జరిగింది. సతీష్ అనే సింగరేణి కార్మికుడు అక్కడికక్కడే మృతి చెందాడు. అతని 11 నెలల కుమారుడు సాత్విక్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ప్రమాదంలో గాయపడిన కుటుంబ సభ్యులను మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.

# జాతీయ రహదారిపై పొగమంచు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు

**యాదాద్రి పెన్ పవర్:** హైదరాబాద్ నుంచి విజయవాడ జాతీయ రహదారిపై దట్టంగా పొగ మంచు అలుముకోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు... దీనితో హైవే పై ,టోల్ ప్లాజాల వద్ద వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి.. దట్టంగా పొగ మంచు కురుస్తుండటంతో హెడ్ లైట్లు వేసుకొని వాహనదారులు ముందుకు వెళ్తున్నారు.. ఎక్కడపడితే అక్కడ రోడ్డు పక్కన వాహనాలు నిలపకుండా హైవే పెట్రోలింగ్ పోలీసులు చర్యలు చేపట్టారు..

# చాట్రాయి మండలంలో పలువురు టిడిపి నేతల రాజీనామా

**ఏలూరు పెన్ పవర్:** నూజివీడు నియోజకవర్గం లో 200 మంది తెలుగుదేశం పార్టీ సభ్యత్వానికి ఆదివారం రాత్రి రాజీనామా చేశారు. దీంతో చాట్రాయి మండలం నరసింహారావు పాలెం తెలుగుదేశం పార్టీకి ఎదురు దెబ్బ తగిలింది. గత 20 సంవత్సరాలుగా పార్టీని నమ్ముకుని పార్టీ కోసం కష్టపడితే వేరే పార్టీ నుంచి వచ్చిన వారికి నాయకులు పెద్దపీట వేస్తున్నారని ఆరోపణలు చేశారు. గ్రామ పార్టీ ప్రెసిడెంట్, అందేకృష్ణ. పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు.గత 20 సంవత్సరాలుగా పార్టీని నమ్ముకొని పార్టీ కోసం కష్టపడితే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన నాయకులకే పెద్దపీట వేస్తున్నారి ఆరోపించారు. పార్టీ అధికారంలో లేకపోయినా గ్రామస్థాయిలో సొంత డబ్బులు ఖర్చు పెట్టి పార్టీని బ్రతికించామని అన్నారు. పార్టీని నమ్ముకున్న వారికి కాకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన వారికి లోన్లు ఇల్లు ఇస్తున్నారని ఆవేదనతో ముకుమ్మడిగా రాజీనామా చేసారు.

# కోనసీమ జిల్లా అమలాపురంలో సంక్రాంతి సందడి... తొలి రోజు భోగి వైభవం..

**అమలాపురం: పెన్ పవర్:** అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో తొలిరోజు భోగి పండుగ భోగిమంటలతో సందడి నెలకొంది...భోగి పండుగను కుటుంబ సమేతంగా కోనసీమ ప్రజలు ఆస్వాదిస్తున్నారు.పాత చేదు అనుభవాలను మర్చిపోయి కొత్త ఆశలతో సంక్రాంతికి భోగిమంటలతో వెల్కమ్ చెబుతున్నారు కోనసీమ వాసులు. ఇతర రాష్ట్రాల నుంచి వేలాదిగా వచ్చి కోనసీమ జిల్లాలో సంక్రాంతి పండుగలను ఘనంగా నిర్వహించుకుంటున్నారు. బంధుమిత్రులతో కుటుంబ సమేతంగా ఒకచోట చేరి భోగిమంటలతో సంక్రాంతిని ఆనందిస్తున్నారు.

# కాకినాడలో ఘనంగా భోగి

**కాకినాడ పెన్ పవర్: :** సంక్రాంతి ముందు రోజు వచ్చే భోగి పండుగను కాకినాడ సిటీ,రూరల్ నియోజకవర్గంలోని ప్రజలు ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు.. నగర,గ్రామ కూడళ్లలో భోగిమంటలు వేసి ఆమంటల వద్ద సందడి చేశారు.నూతన వస్త్రాలు ధరించి ఒకరికొకరు భోగి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.భోగి మంటల్లో భోగి పిడకలు వేసి చిన్నారులు ఉత్సాహ బరితంగా జరుపుకున్నారు..వేకువజాము నుంచే పెద్దవాళ్లు,మహిళలు యువతి,యువకులు కొత్త దుస్తులు ధరించి భోగి పిడకల దండలతో భోగి మంటల చుట్టూ ప్రదక్షిణాలు చేశారు.ఈసందర్భంగా కొందరు భోగి శుభాకాంక్షలు చెప్పుతు ఆనందాన్ని మీడియాతో పాలుపంచుకున్నారు..

# మాజీమంత్రి రోజా నివాసంలో సంక్రాంతి సంబరాలు

**నగరి పెన్ పవర్: :** నగరిలో మాజీ మంత్రి రోజా ఇంటి వద్ద కుటుంబ సభ్యులతో కలిసి భోగి పండుగ సంబరాలు జరుపుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి రోజా భోగి వేడుకల్లో పాల్గొనీ భోగి పాటలు పాడుతూ, డ్యాన్సు చేస్తూ కుటుంబ సభ్యులతో సరదాగా సందడి చేశారు. రాష్ట్ర ప్రజలుకు భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగలు సమయంలో కుటుంబ సభ్యులు తో పంచుకుంటే మరింత ఆనందం గా ఉంటుంది, ఆయుష్షు కూడా పెరుగుతుంది. బంధువులతో ప్రేమలు ఆప్యాయతలు పంచుకుంటే బంధాలు,బంధుత్వాలు మరింత బలపడతాయి. బుక్స్ లో చదువుకుని జ్ఞానం సంపాదించడం కంటే ప్రత్యక్షంగా సమాజంలో చూసి నేర్చుకోవడం సులువని అన్నారు. పల్లె వాతావరణం పండుగలు జరుపుకోవాలి. గత ఐదేళ్లలో సంక్రాంతి పండగ వాతావరణం అంటే కలకళలాడేవి, వ్యాపారాలు బావుండేవి. సూపర్ సిక్స్ హామీలు గాలికి వదిలేశారు చంద్రబాబు. ఈరోజు రాష్ట్ర ప్రజలు అందరు జగనన్న సీఎం గా ఉంటే బావుండేది అనుకుంటున్నారు. సంక్రాంతి అంటేనే రైతులు పండగ, ఈరోజు రైతులు ఇబ్బంది పడుతున్నారు. రైతు పంటలకు భీమా లేదు, సరైన ధర లేదు. విద్యుత్ చార్జీలు పెంచి భారంగా మారాయి. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి భారంగా మారాయి. చంద్రబాబు బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారు. డిప్యూటి సిఎం క్షమాపణలు అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. హిందుత్వ పార్టీలో ఉంటూ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి ఎందుకు నోరు మెదపడం లేదు. దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం నేతలకు అదేవుడే గట్టిగా దెబ్బ కొడతారు.

వైకుంఠ ఏకాదశికి మృతి చెందిన కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుంచి బాధిత కుంటుంబలకు ఎక్స్ గ్రేషియ ఇవ్వాలి. టిటిడి నుంచి ఎక్స్ గ్రేషియా ఇవ్వడం ఏంటి, దానికి మీరు చెప్పడం ఏంటి..? చంద్రబాబు నాయుడు ఫ్రాడ్ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.

# సారిపల్లిపాలెం లో హోం మంత్రి ఇంటి దగ్గర భోగి వేడుకలు

**అనకాపల్లి పెన్ పవర్:** నక్కపల్లి మండలం సారిపల్లిపాలెం హోం మంత్రి స్వగృహం వద్ద ఘనంగా భోగి వేడుకలు జరిగాయి. భోగి వేడుకల్లో హోం మంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. కళాకారులు కేరళా నృత్యంతో సందడి చేసారు. మంత్రి తెలుగు ప్రజలకు భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. భోగి భోగభాగ్యాలతో పాటు జీవితాల్లో కొత్త వెలుగు నింపాలని అన్నారు.

# మోడీ స్కూల్లో టీడీపీ



**విశాఖపట్టణం,జనవరి 13 పెన్ పవర్:** ఇటీవల విశాఖపట్నంలో జరిగిన సభలో మోదీని ఉద్దేశించి చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు నిజమేననిపిస్తుంది. మీ స్కూల్.. నా స్కూల్ ఒకటేనని చంద్రబాబు అన్నది అభివృద్ధి.. విజన్ గురించి. అయితే ప్రత్యర్థిని కట్టడి చేయడానికి దూరం చేయడంలో కూడా ఇద్దరి స్కూలు ఒకటే. మోదీ మంత్రాంగంతోనే నేడు అనేక రాష్ట్రాల్లో కమలం పార్టీ జెండా ఎగురగలిగింది. ఏ ఎన్నిక జరిగినా అది బీజేపీ ఖాతాలో పడటం సర్వసాధారణమయింది. జనాలకు కూడా ఇది పెద్దగా ఆశ్చర్య పోవాల్సిన పనిలేకుండా పోయింది. ఎందుకంటే ముందుగానే బీజేపీ విజయాన్ని అంచనా వేసుకుంటున్నారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అదే సిలబస్ ను పాటిస్తున్నట్లే కనిపిస్తుంది. ప్రత్యర్థులు బలంగా ఉన్న చోట వీక్ చేయడం లక్ష్యం? పెట్టుకున్నట్లు కనిపిస్తుంది. పైకి ఎవరికీ ఇది అర్థం కాకపోయినా లోతుగా అధ్యయనం చేసే రాజకీయ విశ్లేషకులకు మాత్రం ఇది సులువుగానే అర్థమవుతుంది. ఎన్నికలు ఎప్పుడు జరిగినా తిరిగి కూటమి అధికారంలోకి రావాలన్నది చంద్రబాబు ఆలోచన. అందుకు మూడు పార్టీలూ కలసి పోటీ చేస్తాయి. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ లో జగన్ బలమైన శత్రువు. జగన్ ను అంత తేలిగ్గా చంద్రబాబు అంచనా వేయరు. ఎందుకంటే 2024 ఎన్నికల్లోనూ జగన్ ఒంటరిగా పోటీ చేసి 40 శాతం ఓట్లు తెచ్చుకున్నారంటే ఆషామాషీ కాదన్న సంగతి నలభై ఐదేళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబుకు తెలియంది కాదు. ఐదు శాతం ఓట్లు పెరిగినా సీట్లు గల్లంతవుతాయి. అందుకే జగన్ కు బలమైన ప్రాంతాల్లో చంద్రబాబు ఫోకస్ పెట్టినట్లు సమాచారం. ఇందుకోసం ప్రత్యేక స్ట్రాటజీలతో చంద్రబాబు వెళుతున్నట్లే కనిపిస్తుంది. ఒకవైపు పాలనను గాడిలో పెడుతూనే మరొక వైపు జగన్ ను మరింత బలహీనం చేసే ప్రయత్నంలో చంద్రబాబు నిరంతరం స్కెచ్ వేస్తుంటారన్నది కాదనలేని వాస్తవం. అందులో భాగంగానే పవన్ కల్యాణ్ ను ప్రయోగించినట్లు సమాచారం. జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు యువతలోనూ, సామాజికవర్గంలోనూ బలమైన పట్టుంది. రాయలసీమలో జగన్ బలం తక్కువేమీ కాదు. అక్కడ రెడ్డి సామాజికవర్గం ఎక్కువ కావడంతో పాటు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అభిమానంతో పాటు టీడీపీ వ్యతిరేక ఓట్ల శాతం ఒకింత ఎక్కువగానే ఉన్నాయి. కానీ గత ఎన్నికల్లో ఎప్పుడూ లేని విధంగా రాయలసీమలోనూ కూటమి అత్యధిక స్థానాల్లో విజయం సాధించడానికి పవన్ కల్యాణ్ కూడా ఒక కారణమని ఆయన నమ్ముతున్నారు. అందుకే జగన్ సొంత జిల్లా అయిన కడపలోనే కేవలం వైసీపీని మూడు సీట్లకే పరిమితం చేయగలిగామన్నా, ఎన్నడూ గెలవని సీట్లను గెలుచుకున్నా, సుదీర్ఘకాలం తర్వాత నియోజకవర్గాలను సొంతం చేసుకున్నా అందులో పవన్ కల్యాణ్ పాత్ర ఎక్కువగా ఉందని చంద్రబాబు విశ్వసిస్తున్నారు. బలిజ సామాజికవర్గం ఓట్లను... అందుకే రాయలసీమపై పవన్ కల్యాణ్ ను చంద్రబాబు ప్రయోగించినట్లే కనపడుతుంది. పవన్ కల్యాణ్ పర్యటించకున్నా ఉభయ గోదావరి జిల్లాల్లో కూటమి బలంగా ఉంటుంది. ఇక కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రలలో తెలుగుదేశం పార్టీ పట్టు సడలదు. ఇక రాయలసీమలో దాదాపు యాభై రెండు నియోజకవర్గాల్లో అత్యధిక స్థానాలను సొంతం చేసుకోవాలంటే అంత సులువు కాదు. జగన్ ను దెబ్బకొట్టాలంటే అక్కడ ఉన్న మరో బలమైన సామాజికవర్గం బలిజలను తమవైపునకు తిప్పుకోవాలి. అందుకే పవన్ కల్యాణ్ తరచూ కడప, కర్నూలు జిల్లాల్లో పర్యటిస్తున్నారని చెబుతున్నారు. చంద్రబాబు సూచనల మేరకే పవన్ కల్యాణ్ సీమ జిల్లాల్లో పర్యటనలు చేస్తున్నారని సమాచారం. కడపలో కూడా క్యాంప్ కార్యాలయం ప్రారంభిస్తానని పవన్ కల్యాణ్ చేసిన ప్రకటన వెనక కూడా ఇదే ప్రధాన కారణం అని అంటున్నారు. మొత్తం మీద చంద్రబాబు స్కూలులో సిలబస్ మారినట్లే కనిపిస్తుంది.

# క్యూ ఆర్ కోడ్ లో రేషన్ కార్డులు




**కర్నూలు, జనవరి 13, పెన్ పవర్:** ఏపీలో త్వరలోనే నూతన రేషన్ కార్డులు అందుబాటులోకి రానున్నాయి. నవ దంపతులకు కొత్త కార్డులు జారీ చేయనుండగా, పేర్ల మార్పు చేర్పులకు అవకాశం కల్పిస్తూ ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు రాజకీయ పార్టీల రంగులతో ఇచ్చిన రేషన్ కార్డులకు చరమగీతం పాడడంతో పాటు అత్యాధునిక కార్డులను అందించేందుకు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ సన్నాహాలు ప్రారంభించారు.ఆరునెలల పాలనా కాలంలో క్రమంగా అధికార యంత్రాంగాన్ని గాడిన పెడుతూ వస్తున్న కూటమి ప్రభుత్వం.. క్రమంగా ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ వస్తోంది. అందులో భాగంగా పౌర సరఫరాల శాఖలోని అవినీతిపై పెద్ద ఎత్తున దాడులు చేస్తూ.. అక్రమార్కుల ఆట కట్టించింది. ఇక ఇప్పుడు.. నూతన లబ్ధిదారుల ఎంపిక, వారికి జారీ చేయనున్న కార్డుల విషయమై కీలక నిర్ణయం తీసుకుంది. గత కొన్ని నెలలుగా రాష్ట్రంలో రేషన్ కార్డుల జారీ ఆగిపోగా.. అనేక మంది లబ్దిదారులకు కార్డులు జారీ కాలేదు. అలాంటి వారందరికీ ఇప్పుడు.. సరికొత్త కార్డులు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది.కొత్తగా పెళ్లైన దంపతులకు, రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్ల మార్పులు, చేర్పులకూ అవకాశం కల్పించనున్నారు. ఇందు కోసం.. ప్రత్యేకంగా.. ఆన్ లైన్ పోర్టల్ ప్రారంభించనున్నారు. అందుబాటులోని సాంకేతికతను వినియోగించుకుని.. ఇకపై రేషన్ కార్డుల్ని క్రెడిట్ కార్డుల తరహాలో క్యూఆర్ కోడ్ లతో జారీ చేయనున్నారు. ఇందుకోసం ఇప్పటికే.. సన్నాహాలు కూడా పూర్తయ్యాయి. ఈ నెల చివర్లో కానీ, వచ్చే నెల ప్రారంభంలో కానీ.. రాష్ట్ర వ్యాప్తంగా కార్డుల్ని జారీ ప్రక్రియ మొదలు పెట్టనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు.కార్డులపై క్యూఆర్ కోడ్ ఉండనుండగా.. అందులో కుటుంబ సభ్యులకు సంబంధించిన వివరాలు ఉండనున్నాయి. రేషన్ పంపిణీ సమయంలో ఆ కోడ్ ను స్కాన్ చేస్తే పూర్తి వివరాలు తెలిసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. ఈ ప్రతిపాదనకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపితే.. వెంటనే కార్డుల జారీ ప్రక్రియను ప్రారంభించనున్నారు. ప్రస్తుతం.. అధికార యంత్రాగం, ప్రభుత్వం వివిధ పనుల్లో బిజీబిజీగా గడుపుతోంది. తీరికలేని హడావిడిలో ఉండడంతోనే.. కార్డుల ఆమోదం, జారీ ప్రక్రియ ఆలస్యం అవుతుందని అధికారులు చెబుతున్నారు.ప్రభుత్వం హయంలో కొత్తగా పెళ్లైన వాళ్లకు వెనువెంటనే రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించారు. కానీ.. కొన్ని నెలలకే ఆ విధానాన్ని పక్కన పెట్టేశారు. ఆరునెలలకు ఓ సారి మాత్రమే కొత్త కార్డులు జారీ చేస్తామని ప్రకటించారు. దాంతో.. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా మంజూరు చేయాల్సిన కొత్త కార్డులు చాలానే మిగిలిపోయాయి. ఈసారి వాటిని జారీ చేయడంతో పాటు వెనువెంటనే నూతన దంపతులకు కార్డులు మంజూరు చేసే అవకాశాన్ని కల్పించనున్నట్లు సమాచారంరాష్ట్రంలోని చాలా రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు తప్పుల తడకగా మారాయి. దాంతో.. అనేక పథకాల లబ్ధిదారులు నష్టపోతున్నారు. పేర్లు తేడాగా ఉంటున్న కారణంగా చాలా పథకాలకు అనుసంధానించేందుకు వీలు కావడం లేదు. పైగా..ఆన్ లైన్ విధానాన్ని సైతం ఆపేయడంతో.. ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి. ఈ సమస్యలన్నింటినీ ఈ సారి నూతన కార్డుల జారీ సమయంలో పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1.48 కోట్ల రేషన్ కార్డులు ఉండగా.. 3.36 లక్షల రేషన్ కార్డు సమస్యలు పెండింగ్ లో ఉన్నట్లు అధికారిక వర్గాలు వెల్లడిస్తున్నాయి. వీటిలో.. 70 వేలకు పైగా నవదంపతుల నుంచి అందిన దరఖాస్తులుగా చెబుతున్నారు. కార్డుల్లో విభజన కోసం 46 వేలకు పైగా, కొత్త సభ్యుల చేరికలకు 2 లక్షల 13 వేలు, సభ్యులను తొలగించేందుకు 36 వేలు, అడ్రస్ మార్పుల కోసం 9 వేలకు పైగా దరఖాస్తులు అందగా.. రేషన్ కార్డుల్ని సరెండర్ చేసేందుకు 685 మంది సిద్ధంగా ఉన్నట్లు అధికారిక వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇలా.. అన్ని రకాలుగా చూస్తే మరో 2 లక్షల రేషన్ కార్డులు ఇవ్వాల్సి వస్తుందని అధికారుల అంచనా. దాంతో.. రాష్ట్రంలో మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 1.50 కోట్లకు చేరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# మహాకుంభమేళకు వైరస్ ముప్పు

**లక్నో, జనవరి 13, పెన్ పవర్:** ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభ మేళా వేడుక ఘనంగా ప్రారంభమైంది. త్రివేణీ సంగమ క్షేత్రంలో పవిత్ర స్నానమాచరించేందుకు లక్షలాది మంది భక్తులు తరలి వచ్చారు. పుష్య మాసం పౌర్ణమి రోజున ఈ మహా కుంభ మొదలు కావడం మాత్రమే కాదు ఈ రోజు మొదటి రాజ స్నానం. ఈ సందర్భంగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఈ కుంభమేళాలో సాధువుల 13 అఖాడాలు కూడా పాల్గొననున్నాయి. పంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక అయిన ఈ మహా కుంభ 45 రోజుల పాటు సాగనుంది.. ఫిబ్రవరి 25 వ తేదీన మహా శివరాత్రి రోజున రాజ స్నానంతో ఈ వేడుక ముగుస్తుంది. ఈ వేడుకలో పాల్గొనేందుకు దేశం నలుమూల నుంచయి మాత్రమే కాదు విదేశాల నుంచి కూడా భక్తులు వస్తారని గంగా, యమునా, సరస్వతీ నదుల సంగమ ప్రదేశంలో పవిత్ర స్నానం ఆచరిస్తారని భావిస్తున్నారు. దీంతో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేసింది యుపీ సర్కార్.

**రెండు నెలల నుంచి ఏర్పాట్లు**

ప్రపంచస్థాయిలో ప్రత్యేక వేడుకగా కుంభమేళాను నిర్వహించేందుకు ముమ్మరంగా ప్రయత్నిస్తోంది. రెండు నెలలుగా రాత్రింబవళ్లు కార్మికులు ఇక్కడి ఏర్పాట్లు చూస్తున్నారు. వివిధ దేశాల భక్తులు వచ్చే అవకాశం ఉందన్న అంచనాలతో ఏర్పాట్లను కూడా అదే స్థాయిలో చేస్తున్నారు. ఇదంతా ఓకే కానీ ఈ సమయంలో ఉరుములు లేని పిడుగులా ఓ వార్త ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. కోట్లాది మంది భక్తులు ఒకేచోటకు చేరే మహా కుంభమేళా సమయం దగ్గరయ్యేకొద్దీ ఈ కలవరం తీవ్రం అవుతోంది. చైనాలో వైరస్ ... ఈ మాట వినిపిస్తే ప్రపంచ దేశాలు ఉలిక్కిపడుతున్నాయి. కరోనా ప్రపంచానికి మిగిల్చిన చేదు జ్ఞాపకాలు అందుకు కారణం. ఇప్పుడు హెచ్ఎంపీవీ వైరస్ తెరపైకి వచ్చింది. కుంభమేళాకు సంబంధించి కలవరానకి కారణం ఈ వైరస్. ఇప్పటికే కర్ణాటకలో రెండు, చెన్నైలో రెండు, గుజరాత్ లో ఒక కేసు నమోదవ్వడం భయాన్ని పెంచుతోంది. చిన్న పిల్లలు, వృద్ధులకు హెచ్ఎంపీవీ వైరస్ త్వరగా సోకుతుందని డాక్టర్లు చెపుతున్నారు. వైరస్ లక్షణాలు కూడా ఇంచుమించు కరోనాను పోలి ఉంటున్నాయని వార్తలు వస్తున్నాయి. ఈ సమయంలో సుమారు 45 రోజుల పాటు సాగనున్న మహా కుంభమేళా ఇప్పుడు రకరకాల భయాలకు కారణం అవుతోంది. మహాకుంభమేళాకు ఉత్తరప్రదేశ్ సర్కార్ భారీ ఏర్పాట్లు చేసింది. అందుకోసం రూ.7,500 కోట్లు ఖర్చు చేసిందట. ఈ వేడుకలో పాల్గొనేవారి సంఖ్యను లెక్కించడానికి అత్యాధునిక టెక్నాలజీని వినియోగించనున్నారు. భక్తులకు తాత్కాలిక వసతి కల్పించేందుకు 1.6 లక్షల టెంట్లు, సుమారు ఒకటిన్నర లక్షల మరుగుదొడ్లు ఏర్పాటూ చేస్తున్నారు. ఇదే సమయంలో భక్తులకు, పర్యాటకులకు ఇబ్బందులు తలెత్తకుండా సుమారు 10 వేల బోట్లను సిద్ధం చేస్తున్నారు. ప్రపంచం నలుమూలల నుంచి 40 కోట్ల మంది భక్తులు ప్రయాగ్ రాజ్ కు వచ్చే అవకాశం ఉందని అంచనా. 12 ఏళ్లకోసారి జరిగే ఈ కుంభమేళాలో పుణ్యస్నానాలు ఆచరించాలని వచ్చే కోట్లాది మంది భక్తుల్లో పెద్దవారు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ప్రపంచం నలుమూలల నుంచి సుమారు 40 కోట్ల మంది ఒకే ప్రదేశానికి వచ్చి వెళ్లనుండటం.. సరిగ్గా ఇదే సమయంలో హెచ్ఎంపీవీ ఆందోళన కలిగిస్తుండటమో ఈ విషయం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కుంభమేళాకు వచ్చే ప్రతీ భక్తుడికీ ఈ వైరస్ ఉందా లేదా అని పరీక్షించి పంపడం ప్రాక్టికల్ గా సాధ్యమవుతుందా..? అలాకానిపక్షంలో అన్ని దేశాల నుంచీ ప్రజలు రావడం వల్ల వైరస్ వ్యాప్తి ఏ స్థాయికి చేరుకుంటుంది..? కోవిడ్ సమయంలోనూ మొదట్లో లైట్ తీసుకున్నా, తర్వాత వణికించేసింది కదా..? అలా అని ఈ కుంభమేళాను వాయిదా వేసే పరిస్థితి ఉండదు కదా..? వంటి ప్రశ్నలు ఇప్పుడూ నెట్టింట వైరల్ గా మారుతున్నాయి. మరి ఇంత క్లిష్టమైన పరిస్థితులుగా మారినట్లు చెబుతున్న వేళ.. మహా కుంభమేళా నిర్వహణ – హెచ్ఎంపీవీ వ్యాప్తిని అడ్డుకోవడం వంటి విషయాల్లో కేంద్ర, యూపీ రాష్ట్ర ప్రభుత్వాలూ ఎలాంటి నిర్ణయాలు, మరెలాంటి జాగ్రత్తలు తీసుకుంటాయనేది ప్రశ్నార్థకమే.కుంభమేళా ఏర్పాట్లను మాత్రం ఓ రేంజ్ లో చేస్తున్నారు. రహదారుల వెడల్పు నుంచి సంగమ ఘాట్ల సుందరీకరణ వరకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. మొత్తం ప్రభుత్వ యంత్రాంగమంతా మహా కుంభమేళా నిర్వహణలో తలమునకలయ్యింది. ప్రధాని నరేంద్ర మోడీ తన మన్‌కీ బాత్‌లో మహాకుంభ మేళాను.. ఐక్యతా మహాకుంభ్ గా అభివర్ణించారు. ఆక్రమణలు, కోత కారణంగా సంగమం వద్ద గంగా నది 200 నుంచి 500 మీటర్ల వరకు తగ్గిపోయింది. 2024 ప్రారంభంలో అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి చేసిన ఏర్పాట్లను మించి మహాకుంభ మేళాకు ఇప్పుడు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మహాకుంభమేళాను హరిత మేళాగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఎటు చూసినా పచ్చని చెట్లు, పూల మొక్కలతో సంగమ ప్రాంతాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. 3 లక్షల మొక్కలను ఇక్కడ నాటారు. 12 కిలో మీటర్ల మేర అతిపెద్ద ఘాట్‌ను నిర్మించారు. మేళాకు వచ్చే భక్తుల మనసులు దోచుకునేలా సంగమ ప్రాంతంలోని లక్షా 50 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో రామాయణ, మహాభారతాల్లోని పలు అంశాలతో కూడిన కుడ్య చిత్రాలు, తైలవర్ణ చిత్రాలను ఏర్పాటు చేస్తున్నారు. భక్తులకు స్వాగతాలు పలికే చిత్రాలు కూడా మనసును దోచుకునేలా చిత్రీకరిస్తున్నారు.మహాకుంభమేళాకు కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తున్నారు. మొత్తంగా ఏడంచల్లో భద్రతా ఏర్పాట్లు చేశారు. స్థానిక పోలీసులు 13 తాత్కాలిక పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేశారు.

# కోడి పందాలకు సర్వం సిద్ధం



**రాజమండ్రి, భీమవరం, జనవరి 13, పెన్ పవర్:** సంక్రాంతి అంటే వెంటనే గుర్తుకొచ్చేది కోడి పందేలు?! ఉభయ గోదావరి జిల్లాలతో సహా రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో కోడి పందేలు జోరుగా సాగనున్నాయి. లక్షలు కాదు కోట్లలోనే డబ్బులు చేతులు మారే అవకాశం ఉంటుంది.కోడి పందేలకు పెట్టింది పేరు ఉభయ గోదావరి జిల్లాలు?! కృష్ణా, గుంటూరు జిల్లాలో మోస్త?రుగా జరుగుతాయి. ఇతర జిల్లాల్లో అక్కడక్కడ జరుగుతాయి. అయితే కోడి పందేలపై రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. కోడి పందేలాను అడ్డుకోవాలని స్పష్టం చేసింది.ఓవైపు హైకోర్టు ఆంక్ష?లెన్ని ఉన్నా కోడి పందేలు జోరు మాత్రం తగ్గటం లేదు. పందెంరాయుళ్లు తగ్గేదే లేదనంటూ అడుగులు వేస్తున్నారు. అడపాదడపా పోలీసులు హడావుడి చేసినప్పటికీ?. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులే రంగంలోకి దిగడంతో ఈసారి కూడా కోడి పందేలు జోరుగా సాగనున్నాయి. ఒకప్పుడు సరదాగా మొదలైన పందేలు? ఇప్పుడు ఏకంగా ఒక వ్యాపారంగా మారాయని చెప్పొచ్చు. ఈ పందేలు ఆడేందుకు బలంగా ఉన్న కోళ్లను ఎంపిక చేస్తున్నారు. కొన్ని నెలల ముందునుంచే వాటికి పౌష్టికాహారం పెట్టి పందేల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నారు.తూర్పు గోదావరి జిల్లాలో మురమళ్ల, కాట్రేనికోన, వేట్లపాలెం, పశ్చిమ గోదావరి జిల్లాలో భీమవరం, వెంప, సీసలి, దుంపగడప ప్రాంతాలు కోడి పందేలకు పేరు పొందాయి. అయితే ఇవి కాకుండా ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో అన్ని ప్రాంతాల్లో కోడిపందేలా జరుగుతాయి. పెద్ద వాటిల్లో రోజుకు 20 నుంచి 30 పందేలు జరిగితే? గ్రామాల్లో జరిగే చిన్న వాటికి లెక్క ఉండదు. సంక్రాంతి మూడు రోజుల పాటు జరిగే వేలాది కోడి పందాలకు కోడి పుంజులు అవసరమవుతాయి.

**ఈ జాతి కోళ్లదే హవా?**

కాకి, నెమలి, డేగ, పచ్చకాకి, కేతువ వంటి జాతి కోళ్లు పందేల్లో కాలు దువ్వనున్నాయి. వీటి హవానే ఏళ్ల నుంచి కొనసాగుతుంది. ఈ సారి కూడా ఈ జాతి కోళ్లదే హవా కొనసాగుతుందని పందెం రాయుళ్లు అంచనా వేస్తున్నారు. అయితే ఉభయ గోదావరి జిల్లాల్లో సొంతంగా కోడి పుంజులను మేపడం, వాటికి పందేలను నేర్పడం వంటివి చేస్తారు.ఉభయ గోదావరి జిల్లాల్లో ఉన్న కోడి పుంజులు సరిపోగా? ఇతర ప్రాంతాల నుంచి కోడి పుంజులను తెప్పిస్తారు. కోడిపందేల్లో రంగంలోకి దింపే భీమవరం బ్రీడ్ పుంజులకు గిరాకీ ఎక్కువగా ఉంటుంది. సంక్రాంతి కోడి పందేల కోసం ఉండి, ఆకివీడు, చెరుకుమిల్లి, చినమిరం, కాళ్ల, కోనసీమలోని అమలాపురం, లంక, మండపేట, రామచంద్రపురం, పెద్దాపురం తదితర ప్రాంతాల్లో భీమవరం బ్రీడ్ కోడిపుంజుల పెంచుతున్నారు. వీటి పెంపకంతో గోదావరి జిల్లాల్లో వందలాది మంది ఉపాధి కూడా పొందుతున్నారు.కోళ్ల పందేల కోసం బరుల ఏర్పాటు కోసం ఒక ప్రాంతాన్ని నిర్వాహకులు ఎంపిక చేస్తారు. అందులో ఒరిని ఏర్పాటు చేసి కోడి పందేలు నిర్వహిస్తుంటారు. ఈ పందేల్లో గెలిచిన వారి నుంచి కొంత నగదును వసూలు చేస్తుంటారు. ఇదే కాకుండా ఈ పందేలు ఆడటానికి, చూడటానికి వచ్చిన వారి నుంచి కూడా టోకెన్లు పెట్టి మరి కొంత నగదు వసూలు చేస్తారు.పందేలు జరిగే ప్రాంతాల్లో పార్కింగ్ ఏర్పాటు చేసి వాహనదారుల నుంచి డబ్బులు తీసుకుంటారు. ఇలా పందేలు నిర్వహించడం వల్ల ప్రజల నుంచి వివిధ రూపాల్లో భారీగా నగదు వసూలు చేస్తున్నారు.

**కోట్లల్లోనే ?!**

కోళ్ల పందేలను సంక్రాంతి పండుగ లక్ష్యంగానే నిర్వహిస్తుంటారు. ఈ సందర్భంగా గంటల వ్యవధిలోనే లక్షలకు లక్షలు చేతులు మారుతుంటాయి. పందెం కోళ్లపై పెట్టుబడి ఆదాయం రెండింతలు అవుతుంది. దీంతో చాలా మంది ఈ పందేలను కాయడానికి ఆసక్తి చూపిస్తుంటారు. ఇలా సంక్రాంతి సీజన్‌లో కోడి పందేలా వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. ఉభయ గోదావరి జిల్లాల్లో ఇప్పటికే బరులు ఏర్పాటు చేశారు. మొత్తం మీద కోడి పందేల్లో కోట్ల రూపాయాలు చేతులు మారుతాయి.ఈ పందేలను చూడటానికి ఎక్కడెక్కడి నుంచో జనం భారీగా తరలివస్తుంటారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాలతో పాటు హైదరాబాద్, బెంగళూరు, కర్ణాటక, చెన్నై తదితర ప్రాంతాల నుంచి కూడా ఈ పందేలను చూడటానికి వస్తుంటారు. సామాన్యులతో పాటు రాజకీయ, సినీ, వ్యాపార, ఎన్‌ఆర్‌ఐలతో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు అనేక మంది వస్తుంటారు. వీరు కూడా పందేలు కాయడానికి ఆసక్తి చూపుతారు. ముఖ్యంగా సంక్రాంతి పండుగ రోజులనే లక్ష్యంగా చేసుకుని ఈ వ్యాపారం జోరుగా కొనసాగుతోంది.కోళ్ల పందేలు జరగకుండా ఆపాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. అయితే హైకోర్టు ఆదేశాలు ఇచ్చిన ఉత్తర్వులను బేఖాతరు చేస్తున్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లో కోడి పందేల కోసం వందల కొలది బరులు సిద్ధం చేశారు. రాజకీయ ప్రముఖులు రంగంలోకి దిగడంతో పోలీసులు కూడా చేతులెత్తేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే అక్కడక్కడ బరులపై దాడులు చేసినట్లు పోలీసులు హడావుడి చేస్తున్నారు. ఏదీ ఏమైనా ఈ సారి కూడా కోళ్ల పందేల్లో కోట్ల రూపాయలు చేతులు మారుతాయని అంచనా వేస్తున్నారు?!

# ఏపీలో రోడ్లకు మహార్దశ

**ఒంగోలు, జనవరి 13, పెన్ పవర్:** సంక్రాంతికి నగరాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలకు సొంతూళ్లకు వెళ్తుంటారు. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి ఏపీకి భారీగా తరలివస్తుంటారు. ప్రజల ప్రయాణాల సజావుగా సాగాలంటే ముఖ్యంగా రోడ్డులు సవ్యంగా ఉండాలి. గత ఐదేళ్లలో ఏపీలో రోడ్ల పరిస్థితి అంతగా బాగాలేదు. ఎక్కడ చూసిన గుంతల రోడ్లే దర్శనం ఇచ్చేవి. అసెంబ్లీ ఎన్నికల్లో రోడ్ల సమస్య కూడా కీలక పాత్ర పోషించింది. సంక్షేమంపై దృష్టి పెట్టిన గత ప్రభుత్వం...రోడ్ల మరమ్మత్తులను మరిచింది. దీంతో గుంతల రోడ్లలో ప్రయాణాలు చేయలేక ప్రజలు నానాఅవస్థలు పడేవారు. ఏపీని గుంతల రాజ్యం చేశారని...కూటమి పార్టీలు విమర్శలు చేస్తూ, తాము అధికారంలోకి వస్తే రహదారులను నిర్మిస్తామని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అధికారంలోకి వచ్చిన కూటమి పార్టీలు...ఇప్పుడు రోడ్ల మరమ్మత్తులు, కొత్త రోడ్ల నిర్మాణంపై దృష్టి సారించాయి. సంక్రాంతికి సొంతూళ్లకు వచ్చే వాళు రోడ్లు బాగోలేదని ఫిర్యాదులు చేయకూడదని సీఎం చంద్రబాబు సైతం అధికారులను ఆదేశించారు.ఏపీలో రోడ్లను నిర్మాణం, విస్తరణ చేపట్టేందుకు రూ.4593 కోట్లతో పనులు ప్రారంభించారు. గ్రామాల నుంచి పట్టణాల వరకు రోడ్ల గుంతలకు శరవేగంగా మరమ్మత్తులు చేస్తు?న్నారు. కొన్ని చోట్ల కొత్త రోడ్లు వేస్తున్నారు. రాష్ట్రంలో యుద్ధప్రాతిపదికన గుంతలు పూడ్చే పనులు చేపట్టారు. గుంతలు పూడ్చడంతో వాహనదారులకు కొంత ఉపశమనం కలిగిస్తోంది. 2025-2026 ఆర్థిక సంవత్సరం నుంచి 2029-2030 వరకు ఐదేళ్లలో 40,178 కిలోమీటర్ల మేర రోడ్లను నిర్మించాలని ఇంజినీర్లు అంచనా వేశారు. ఇందుకు రూ.43,173 కోట్ల వ్యయం అవుతుందని ఇంజినీర్లు అంచనా వేశారు.

రూ.242 కోట్లతో ఆదోని బైపాస్ రోడ్డు

రూ.245 కోట్లతో దోర్నాల కుంట జంక్షన్ రోడ్డును 2 లైన్ల రోడ్డుగా విస్తరణ

రూ.601 కోట్లతో సంగమేశ్వరం- నల్లకాలువ, వెలుగోడు- నంద్యాల రోడ్లను 2 లైన్లుగా విస్తరణ

రూ.160 కోట్లతో 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ తాడిపత్రి బైపాస్ రోడ్డు

రూ.135 కోట్లతో మైదుకూరు-ముదిరెడ్డిపల్లి రోడ్డును 2 లైన్ల రోడ్డుగా విస్తరణ

రూ.1,321 కోట్లతో వేంపల్లి చాగలమర్రి సెక్షన్ విస్తరణ

రూ.394 కోట్లతో దావులపల్లి- మల్లపాలెం రోడ్డును 2 లైన్ల రోడ్డుగా విస్తరణ

రూ.369 కోట్లతో జీలుగుమిల్లి- బుట్టాయగూడెం ఄ ఎల్ఎన్డీ పేట-పట్టిసీమ రోడ్లను 2 లైన్లుగా విస్తరణ

రూ.882 కోట్లతో కొండమోడు- పేరేచెర్ల రోడ్డును 4 లైన్లుగా విస్తరణ

రూ.244 కోట్లతో గ్రీన్ ఫీల్డ్ పాడేరు బైపాస్ రోడ్డు

ఏపీలో దశాబ్దాలుగా రోడ్ల సౌకర్యానికి నోచుకోని గ్రామాలకు నూతన రహదారుల నిర్మాణాలు మొదలయ్యాయి. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన-4లో ఈ గ్రామాలకు ప్రాధాన్యమిస్తున్నారు. ప్రాథమికంగా

685 గ్రామాలను గుర్తించారు. నాలుగేళ్లలో ఈ గ్రామాల్లో తారు రోడ్లు నిర్మించి సమీపంలో ప్రధాన రహదారులకు అనుసంధానించనున్నారు. పీఎం గ్రామీణ సడక్ యోజన-3 మార్చి నెలాఖరుతో ముగియనుంది. ఈ పథకం కింద నాలుగో దశలో చేపట్టనున్న పనులకు డీపీఆర్ లు సిద్ధం చేయాలని కేంద్రం అన్ని రాష్ట్రాలకు మార్గదర్శకాలు జారీ చేసింది. 500 కంటే ఎక్కువ జనాభా గల మైదాన ప్రాంతాలు, 200 కంటే ఎక్కువ జనాభా ఉండి వెనుకబడిన ప్రాంతాలు, 100 కంటే ఎక్కువ జనాభా కలిగి మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కొత్తగా తారు రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు.ఏపీలో పీఎంజీఎస్వై-4 తొలి దశలో చేపట్టే పనుల కోసం జనవరి నెలాఖరులోగా డీపీఆర్‌లు సిద్ధం చేసి కేంద్రం ఆమోదానికి పంపనున్నారు. రాష్ట్రంలో ప్రాథమికంగా గుర్తించిన 685 గ్రామాల్లో మొదటి విడతలో 150 గ్రామాల్లో నూతన రోడ్లు నిర్మించనున్నారు. గ్రామాల్లో ప్రస్తుత రోడ్ల పరిస్థితిని ఇంజినీర్లు క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నారు.

# పైప్ ద్వారా గ్యాస్

**తిరుపతి, జనవరి 13, పెన్ పవర్:** ధ్రప్రదేశ్ రాష్ట్రానికి సుదీర్ఘ కోస్టల్ ఏరియా ఉండడం ఓ వరమన్నారు సీఎం చంద్రబాబు నాయడు. ఆ కారణంగానే.. రాష్ట్రంలో గ్యాస్ ఉత్పత్తి భారీ ఎత్తున ఉందని అన్నారు. రాష్ట్రంలో ఉత్పత్తి పెద్దఎత్తున ఉన్నా, వినియోగంలో ఇంకా వెనుకబడి ఉన్నామని అన్నారు. తిరుచానూరు నుంచి రాష్ట్రంలో ఇంటింటికి సహజవాయువు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఆ తర్వాత గ్యాస్ కంపెనీ ఏర్పాటు చేసిన సదస్సులో మాట్లాడుతూ.. అనేక అంశాల్లో ప్రభుత్వ ఆలోచనల్ని వెల్లడించారు.తొలుత తిరుచానూరుకు చెందిన శరవణ్ అనే లబ్ధిదారుడి ఇంట్లో స్వయంగా టీ పెట్టిన సీఎం చంద్రబాబు.. రాష్ట్రంలో విస్తారమైన సహజ వనరులున్నాయని, వాటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలి అనుకుంటున్నట్లు తెలిపారు. ప్రథమ్ థింక్ గ్యాస్ సీఎన్జీ వాహనాలను ప్రారంభించారు. రాష్ట్రంలో చాలా తక్కువ వినియోగంలో ఉన్న గ్యాస్ వాడకాన్ని రానున్న రోజుల్లో.. వివిధ పథకాలతో భారీగా పెంచేందుకు ప్రణాళిక రచిస్తున్నట్లు తెలియజేశారు.కాలుష్యరహిత సమాజం కోసం అంతర్జాతీయంగా ఎంతో కృషి జరుగుతుందన్న సీఎం చంద్రబాబు.. తామ ప్రభుత్వం సైతం 2047 నాటికి స్వర్ణాంధ్ర లక్షంగా పని చేస్తున్నట్లు తెలియజేశారు. భవిష్యత్తులో హైడ్రోజన్ ఉత్పత్తులను.. ఏపీ నుంచి ఇతర దేశాలకు ఎగుమతి చేస్తామని వెల్లడించారు. రాష్ట్రంలోని గోదావరి బేసిన్ నుంచే 40 శాతం గ్యాస్ లభిస్తుందని తెలిపారు. ఇంటింటికి గ్యాస్ సరఫరా కోసం గతంలోనే ఆలోచనల చేసినట్లు తెలిపిన సీఎం చంద్రబాబు.. 2014-19 మధ్య కొన్ని ప్రణాళికల్ని రచించినట్లు తెలిపారు. ఇంటింటికి గ్యాస్ కోసం 5 కంపెనీలను సంప్రదించినట్లు వెల్లడించారు. 99 లక్షల కుటుంబాలకు గ్యాస్ సరఫరా చేసేందుకు ప్రయత్నాలు

చేస్తున్నట్లు తెలిపిన సీఎం.. ప్రతీ ఇంటికి పైప్ లైన్ ద్వారా స్వచ్ఛమైన గ్యాస్ అందిస్తామని హామీ ఇచ్చారు."నాడు దీపం 1 ద్వారా ఇంటింటికి గ్యాస్ కనెక్షన్ ఇచ్చాం. నేడు దీపం 2 ద్వారా ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు ఇస్తున్నాం. మరొక్క అడుగు ముందుకు వేసి, 24 గంటలు గ్యాస్ సరఫరా అయ్యేలా, నేరుగా పైప్ లైన్ ద్వారా నేచురల్ గ్యాస్ సరఫరాను ప్రారంభించాం" అని సీఎం చంద్రబాబు అన్నారు. తిరుచానూరులో ఇంటింటికి నేచురల్ గ్యాస్ సరఫరాను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. వాణిజ్య వాహనాలు, ఆటో రిక్షాలు, సీఎన్జీ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు.ఏపీ త్వరలోనే గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారుతుందని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. భవిష్యత్‌లో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తులు ఎగుమతి చేస్తామని స్పష్టం చేశారు. తిరుచానూరులో ఇంటింటికీ పైప్‌లైన్ ద్వారా గ్యాస్ పంపిణీ పథకం ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. గ్రీన్ ఎనర్జీ వల్ల అనేక ఉపయోగాలున్నాయన్నారు. రాష్ట్రంలో 99 లక్షల కుటుంబాలకు గ్యాస్ సరఫరా చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో సహజ వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. హైవేలు, సముద్రతీరం, పోర్టులు, విమానాశ్రయాలు వంటి మౌలిక సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. ఇంటింటికీ గ్యాస్ సరఫరాకు 5 కంపెనీలను సంప్రదించామన్నారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర కోసం పనిచేస్తున్నామని సీఎం వివరించారు.ఏజీడీపీ... 'థింక్ గ్యాస్' పేరిట కింద పైపుల ద్వారా గృహాలు, పరిశ్రమలకు నేరుగా నేచురల్ గ్యాస్ అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ మద్దతుతో తిరుపతితో పాటు రాయలసీమలోని మరో మూడు జిల్లాల్లో ఇంటింటికీ గ్యాస్ సరఫరాకు 25 సంవత్సరాల లైసెన్స్ పొందింది. ఈ సంస్థ గృహ వినియోగదారులు, పారిశ్రామిక యూనిట్లు, వాహన యజమానులకు కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (అఔఉ) సరఫరా చేస్తుంది.డీపీఎన్జీ పర్యావరణ అనుకూలమైంది. అలాగే తక్కువ ఖర్చుతో ఎల్పీజీకి ప్రత్యామ్నాయం. ఎల్పీజీ సిలిండర్ల మాదిరిగా కాకుండా, డీపీఎన్జీ పైప్‌లైన్‌ల ద్వారా ప్రతి ఇంటికి నేరుగా గ్యాస్ సరఫరా చేస్తారు. ఎల్పీజీతో పోలిస్తే రవాణా ఖర్చులు తగ్గుతాయి. వినియోగదారులకు సురక్షితమైన, అనుకూలమైన గ్యాస్ సరఫరా చేయొచ్చని నిర్వాహికులు అంటున్నారుతిరుపతి పర్యటన పూర్తిచేసుకున్న సీఎం చంద్రబాబు....తన స్వగ్రామమైన నారావారిపల్లెకు బయలుదేరి వెళ్లారు. మూడు రోజుల పాటు తన కుటుంబ సభ్యులతో కలిసి తన స్వగ్రామంలో సీఎం చంద్రబాబు సంక్రాంతి వేడుకల్లో పాల్గొంటారు. నారావారిపల్లెలో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. సీఎం చంద్రబాబు కుటుంబ సభ్యులు నారా భువనేశ్వరితోపాటు, ఆయన కుమారుడు మంత్రి నారా లోకేశ్, ఆయన భార్య బ్రాహ్మణి, మనవుడు దేవాన్ష్ నందమూరి కుటుంబ సభ్యులు సైతం ఇప్పటికే నారా వారి పల్లెకు చేరుకున్నారు.

## ఆత్రేయపురంలో బోట్ రేసింగ్

**కాకినాడ, జనవరి 13, పెన్ పవర్:** ఏపీలో సంక్రాంతి జోష్ మామూలుగా లేదు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తొలి సంక్రాంతి కావడంతో అధికార కూటమి నేతలు కొత్త విన్యాసాలకు తెరలేపుతున్నారు. కేరళ అందాలను సొంత చేసుకున్న కోనసీమలో....కేరళ తరహాలో పడవ పోటీలు నిర్వహించారు. ఏపీలో సంక్రాంతి జోష్ మామూలుగా లేదు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తొలి సంక్రాంతి కావడంతో అధికార కూటమి నేతలు కొత్త విన్యాసాలకు తెరలేపుతున్నారు. కేరళ అందాలను సొంత చేసుకున్న కోనసీమలో....కేరళ తరహాలో పడవ పోటీలు నిర్వహించారు. కోనసీమ జిల్లాలోని ఆత్రేయపురంలో పడవ పోటీలు ప్రత్యేకంగా నిలిచాయి. వీటితో పాటు స్విమ్మింగ్ పోటీలు కూడా నిర్వహించారు.మినీ కేరళగా పేరొందిన కోనసీమ జిల్లా ఎప్పుడూ ప్రత్యేకంగానే నిలుస్తోంది. అక్కడి ప్రజలు, నేతలు వేడుకల్లో తమ ప్రత్యేకతను చాటుకుంటారు. ఉభయ గోదావరి జిల్లాల్లో సంక్రాంతి పండుగ అద్భుతంగా నిర్వహిస్తారు. ఈ పండుగను పురస్కరించుకుని అనేకనేక కొత్త కొత్త ఆలోచనలతో వేడుకలు నిర్వహిస్తున్నారు. కేరళ అందాలకు మాత్రమే కాదు, కేరళ సంప్రదాయ క్రీడలను సైతం వారసత్వంగా నిర్వహిస్తామని అక్కడి ప్రజా ప్రతినిధులు అంటున్నారు.కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు ఆధ్వర్యంలో ఆత్రేయపురంలో కేరళ తరహా పడవ పోటీలు జరిగాయి. దీంతో పాటు స్విమ్మింగ్ పోటీలు కూడా జరిగాయి. ఆత్రేయపురం మండలంలోని బొబ్బర్లంక మధ్య డెల్టా ప్రధాన పంట కాలువలో ఈ పోటీలు అంగరంగవైభవంగా జరిగాయి. వీటిని తిలకించేందుకు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు.మూడు రోజుల పాటు జరిగే సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ సంక్రాంతి సంబరాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ ట్రోఫీ ఉత్సవాలను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పావురాలను ఎగురవేసి ప్రారంభించారు. స్విమ్మింగ్ పోటీలను ఎంపీ గంటి హరీష్ మాధుర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆత్రేయపురం రోడ్డు నుంచి అధిక సంఖ్యలో మహిళలు రంగవల్లులతో తమ నైపుణ్యానికి అద్దం పట్టారు. పతంగి పోటీల్లో తమ పతంగులను ఎగురవేశారుప్రతి ఏటా ట్రోఫి పోటీలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు. ఈ పోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి. పోటీల్లో విజేతులకు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ బహుమతులు అందజేశారు. అమెరికా నుంచి సంక్రాంతి పండుగకు స్వదేశానికి వచ్చిన 70 ఏళ్ల పైబడిన వృద్ధురాలు స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొనడం విశేషంగా నిలిచింది

## కొలికపూడి సంగతేంటీ...

**విజయవాడ, జనవరి 13, పెన్ పవర్:** తెలుగుదేశం పార్టీ అత్యంత క్రమశిక్షణ కలిగిన పార్టీ. ప్రాంతీయపార్టీ కావడంతో అధినేత ఆగ్రహానికి గురి కాకూడదని ఎవరైనా భావిస్తారు. కానీ ఈ టర్మ్ లో మాత్రం ఎమ్మెల్యేలు మాత్రం నోరు జారిపోతున్నారు. తాడిపత్రిలో షాడో ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్న జేసీ ప్రభాకర్ రెడ్డి ప్రతి రోజూ ఏదో ఒక వివాదాస్పద వ్యాఖ్యలు చేసి కూటమి పార్టీలకు తలనొప్పిగా తయారయ్యారు. మూడు పార్టీల్లోనూ ఇబ్బందికరమైన పరిస్థితులను ఎమ్మెల్యేలు సృష్టిస్తున్నారు. కానీ అధినాయకత్వం ఏ చర్యలు తీసుకోలేకపోతుంది. ఆదోని బీజేపీ ఎమ్మెల్యే పార్థసారధి ఆ పార్టీ లైన్ కు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. జనసేనలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఏదో ఒక వివాదంలో చిక్కుకుంటున్నారు. ఇక టీడీపీలో కృష్ణాజిల్లాలోని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు కూడా అంతే. ఆయనను కట్టడిచేయడం ఎవరి వల్ల కావడం లేదు. తొలిసారి గెలిచిన కొలికపూడి శ్రీనివాసరావు సొంత పార్టీ నేతలను ఇబ్బంది పెడుతున్నారు. అమరావతి రాజధాని ఉద్యమంలో పాల్గొని చంద్రబాబుకు దగ్గరై కొలికపూడి శ్రీనివాసరావు తిరువూరు టిక్కెట్‌ను సంపాదించారు. చివరకు సీనియర్ నేతలు జవహర్‌ను కూడా పక్కన పెట్టి కొలికపూడికి చంద్రబాబు టిక్కెట్ ఇచ్చారు. కొలికపూడి శ్రీనివాసరావు ఎమ్మెల్యే అయిన వెంటనే తన వైఖరిని పూర్తిగా మార్చారు. సొంతపార్టీ నేతలనే వేధింపులకు గురిచేస్తున్నారన్న ఆరోపణలు వచ్చాయి. తిరువూరు నియోజకవర్గంలో ఒక ఇంటిని కూల్చివేయడానికి తానే కుర్చీ వేసుకుని కూల్చేందుకు చేసిన ప్రయత్నం కూడా విమర్శలకు దారి తీసింది. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొలికపూడి శ్రీనివాసరావును పిలిచి క్లాస్ పీకినట్లు వార్తలు వచ్చాయి. ఇక ఇటీవల కొలికపూడి కమ్మ సామాజికవర్గం నేతలపై చేసిన వ్యాఖ్యలు పెద్దదుమారమే రేపాయి. తిరువూరులో తక్కువ శాతం ఉన్న కమ్మ సామాజికవర్గం నేతల ఆధిపత్యం ఏంటని ఆయన బహిరంగంగానే ప్రశ్నించారు. అన్నిపదవులు, ప్రధానమైనవన్నీ కమ్మవారికే కావాలంటే ఎలా? అని ప్రశ్నించారు. టీడీపీ గెలుపునకు కారణమైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు పదవులు ఎలా వస్తాయని, కమ్మోళ్లను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని కూడా ఆయన గట్టిగా కృష్ణా జిల్లాలో ప్రశ్నించడంతో ఆయన వైఖరిపై తెలుగుదేశంపార్టీ అధినాయకత్వం గుర్రుగా ఉంది. కొలికపూడి వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ విషయాన్ని తిరువూరులోని ముఖ్య నేతలతో పాటు కమ్మ సామాజికవర్గం నేతలు కూడా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. లోకేష్ కూడా ఆయన వైఖరిని తప్పుపట్టినట్లు చెబుతున్నారు. తాజాగా తిరువూరు నియోజకవర్గంలోని గొపాలపురంలో ఒక రహదారికి సంబంధించి ఇరువర్గాల మధ్య జరిగిన గొడవలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తలదూర్చారు. వారిలో ఒక వర్గానికి అండగా నిలబడ్డారు. అయితే ఎమ్మెల్యే కొలికపూడి తమను కొట్టి అవమానపర్చారంటూ భూక్యా చంటి పురుగు మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించారు. వైసీపీ వార్డు సభ్యురాలిగా ఉన్న భూక్యాచంటిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇద్దరు అన్నదమ్ముల మధ్య జరిగిన గొడవలో ఎమ్మెల్యే తలదూర్చి పార్టీకి తలనొప్పిగా మారారంటున్నారు. అయితే భూక్యాచంటికి ప్రమాదం తప్పిందని వైద్యులు చెప్పారు. దీనిపై కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఫిర్యాదు అందింది. ఈ వివాదానికి సంబంధించి కొలికపూడి నుంచి వివరణ తీసుకోవాలని చంద్రబాబు పార్టీనేతలను ఆదేశించారు. మొత్తం మీద ఎమ్మెల్యే కొలికపూడి పార్టీకి తలనొప్పిగా తయారయ్యారు. ఆయనకు ఎన్నిసార్లు చెప్పినా ఆగేట్లు లేదని, ఆయనను వదిలించుకోవడమే మేలన్న అభిప్రాయం పార్టీ అధినాయకత్వంలో మొదలయిందంటున్నారు.

## నారావాలిపల్లెలో సంక్రాంతి సంబరాలు

## పాల్గోన్న సీఎం చంద్రబాబు కుటుంబం

**నారావారిపల్లె: పెన్ పవర్:** నారావారిపల్లెలో సీఎం కుటుంబ సభ్యులు సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్ఆరు. సీఎంచంద్రబాబు,కుటుంబ సమేతంగా పండుగ కార్యక్రమాల్లో పాలు పంచుకున్ఆరు. నారా భువనేశ్వరి, నారా బ్రాహ్మణి ముగ్గుల పోటీలను ఆసక్తిగా తిలకించారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ఇచ్చారు. .

## యధేచ్ఛగా కొనసాగిన కోడిపందెలు



**హైదరాబాద్ పెన్ పవర్:** సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఏపీలో కోడి పందేలు జోరుగా సాగుతున్నాయి. కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గంలోని సూరంపల్లి, రామవరప్పాడు, అంపాపురంలో, ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలో కోడి పందేలను నిర్వహిస్తున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పెదఅమిరంలో కోడి పందేలను డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు ప్రారంభించారు. కోడి పందేలను చూసేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు.

## రెండు గుడిసెలు దగ్ధం

**హైదరాబాద్ పెన్ పవర్:** సోమవారం ఉదయం శ్రీశైలం సమీపంలోని శిఖరేశ్వరం వద్ద ఉన్న రెండు చెంచు ల గుడిసెలు అగ్నికి ఆహుతి అయ్యాయి. గుడిసెలలో ఒక్కసారిగా చెలరేగిన మంటలకు క్షణాల్లో రెండు గుడిసెలు ఆహుతైయాయి. వెంటనే అప్రమత్తమైన సెక్యూరిటీ, అటవీశాఖ సిబ్బంది, ఉన్నత స్థాయి అధికారులకు సమాచారం అందజేశారు. సకాలంలో ఫైర్ ఇంజన్ సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదంలో రెండు గుడిసెల పూర్తిగా దగ్ధం అయ్యాయి. ఘటనలో ఎటువంటి ప్రాణాపాయం లేకపోవడంతో అందరై ఊపిరి పీల్చుకున్నారు.

# వరల్డ్ కప్‌కు రాయుడు సెలక్ట్ అవ్వడం కోహ్లీకి ఇష్టం లేదు

## ఉతప్ప సంచలన ఆరోపణలు



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా మాజీ ఆటగాడు రాబిన్ ఉతప్ప సంచలన ఆరోపణలతో మరోసారి వార్తల్లో నిలిచాడు. ముఖ్యంగా కోహ్లీని టార్గెట్ చేస్తూ అతను చేస్తున్న వ్యాఖ్యలు పెద్ద దుమారమే లేపుతున్నాయి. ఇటీవలే యువరాజ్ సింగ్ క్రికెట్ కెరీర్ కు రిటైర్మెంట్ ప్రకటించడానికి కోహ్లీనే కారణమని చెప్పిన ఉతప్ప.. తాజాగా భారత మాజీ బ్యాటర్ అంబటి రాయడు 2019 వన్డే వరల్డ్ కప్ కు ఎంపిక కాకపోవడానికి కోహ్లీనే నిందించాడు.

లల్లన్‌టాప్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలోఉతప్ప మాట్లాడుతూ.."ఆటగాళ్లను ఎంపిక చేయడానికి కెప్టెన్ పాత్ర ఉంటుంది. ఈ విషయాన్ని నేను కూడా అంగీకరిస్తున్నాను. అయితే కోహ్లీ తన వ్యక్తిగతంగా రాయుడిని టార్గెట్ చేశాడు. 2019 వన్డే వరల్డ్ కప్ భారత జట్టుకు కోహ్లీ కెప్టెన్సీ చేస్తున్నాడు. కోహ్లీకి ఇష్టం లేకపోతే ఎవరూ జట్టులోకి రావడానికి వీలు లేదు. అంబటి రాయుడు విషయంలోనూ దే జరిగింది. అంబటి రాయుడు అంటే కోహ్లీకి నచ్చేది కాదు. ఈ కారణంగానే 2019 వన్డే ప్రపంచ కప్ భారత జట్టు నుంచి రాయుడిని ఎంపిక చేయలేదు".

అని ఈ మాజీ క్రికెటర్ అన్నాడు. 2019 వరల్డ్ కప్ లో ఆస్ట్రేలియాతో మ్యాచ్ లో శిఖర్ ధావన్ గాయపడినప్పుడు అతని స్థానంలో అంబటి రాయుడిని జట్టులోకి తీసుకుంటారని భావించినా అది జరగలేదు. ధావన్ స్థానంలో ఆల్‌రౌండర్ విజయ్ శంకర్‌ను సెలక్టర్లు ఎంపిక చేశారు. విజయ్ శంకర్ ఎంపిక అప్పట్లో పెద్ద వివాదానికి దారి తీసింది. భారత క్రికెట్ ఫ్యాన్స్ తో పాటు దిగ్గజ క్రికెటర్లు సెలక్షన్ కమిటీ చీఫ్ ఎంఎస్‌కే ప్రసాద్ పై నెటిజన్స్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కానీ ఇప్పుడు రాయుడును తప్పించడంలో కోహ్లీ పాత్ర ఉందని ఉతప్ప చెప్పడంతో ఆశ్చర్యానికి గురి చేస్తుంది.

# బిగ్ బాష్ లీగ్‌లో జొకోవిచ్ సర్ ప్రైజ్.. స్టోయినిస్ పవర్ హిట్టింగ్‌కు ఫిదా



**హైదరాబాద్ పెన్ పవర్:** సాధారణంగా టెన్నిస్ క్రికెటర్లకు క్రికెట్ తెలియదు. ఒకవేళ తెలిసినా క్రికెట్ మ్యాచ్ చూసేందుకు ఆసక్తి చూపించరు. కానీ నోవాక్ జొకోవిచ్ మాత్రం చాలా డిఫరెంట్. స్టార్ టెన్నిస్ ప్లేయర్ అయినప్పటికీ ఎంతో సింపుల్ గా క్రికెట్ మ్యాచ్ చూడటానికి స్టేడియానికి వచ్చాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియాలో బిగ్ బాష్ లీగ్ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఆదివారం (జనవరి 12) మెల్‌బోర్న్ రెనెగేడ్స్, మెల్‌బోర్న్ స్టార్స్‌కు మధ్య జరిగిన మ్యాచ్ లో మాజీ వరల్డ్ నెంబర్ వన్ ప్లేయర్ జొకోవిచ్ కనిపించి సర్ ప్రైజ్ చేశాడు.

ఈ మ్యాచ్ లో జొకోవిచ్ ఇచ్చిన రియాక్షన్ వైరల్ అవుతుంది. ఇన్నింగ్స్ 8 వ ఓవర్ లో మూడో బంతిని టామ్ రోజర్స్ మార్కస్ స్టోయినిస్ కు ఓవర్ పిచ్ బాల్ వేశాడు. ఈ బంతిని స్టోయినిస్ లాంగ్ ఆన్ దిశగా భారీ షాట్ ఆడాడు. గాల్లోకి ఎంతో పైకి లేచిన బంతిని బౌండరీ వద్ద కేన్ రిచర్డ్సన్ కదలకుండా క్యాచ్ పట్టేశాడు. ఈ క్యాచ్ కు జొకోవిచ్ షాక్ కు గురయ్యాడు. ఆశ్చర్యంగా చూస్తూ కళ్ళు పెద్దవి చేస్తూ చూశాడు. క్యాచ్ పట్టగానే ఒక్కసారిగా కెమెరాలన్నీ జొకోవిచ్ వైపు చూపించారు. కామెంటేటర్స్ సైతం జొకోవిచ్ షాక్ అయ్యాడు అని చెప్పడం విశేషం.

ఈ మ్యాచ్ లో 42 పరుగులతో మెల్‌బోర్న్ రెనెగేడ్స్ పై, మెల్‌బోర్న్ స్టార్స్ 42 పరుగుల తేడాతో ఘన విజయం సాధించారు. ప్రస్తుతం జొకోవిచ్ ఆస్ట్రేలియన్ ఓపెన్ ఆడడానికి మెల్ బోర్న్ చేరుకున్నాడు. సోమవారం అతని మ్యాచ్ ప్రారంభం కానుండగా ఒక రోజు ముందు ఆదివారం సరదాగా మ్యాచ్ చూడడానికి గ్రౌండ్ కు వచ్చాడు. కెరీర్ లో ఇప్పటివరకు 24 గ్రాండ్ స్లామ్స్ గెలిచి అత్యధిక టైటిల్స్ గెలుచుకున్న ఆటగాళ్లలో అగ్ర స్థానంలో కొనసాగుతున్నాడు. 25 వ గ్రాండ్ స్లామ్ టైటిల్ గెలిచి చరిత్ర సృష్టించాలని ఆరాటపడుతున్నాడు. గత ఏడాది ఆసీస్ బ్యాటర్ స్టీవ్ స్మిత్.. జొకోవిచ్ తో సరదాగా టెన్నిస్ మ్యాచ్ ఆడి సందడి చేశాడు.

# బవుమాకు కెప్టెన్సీ.. ఛాంపియన్స్ ట్రోఫీకి సౌతాఫ్రికా జట్టు ప్రకటన



**హైదరాబాద్ పెన్ పవర్:** ఫిబ్రవరి 19న ప్రారంభమయ్యే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి ఆస్ట్రేలియా స్క్వాడ్ ను ఆ దేశ క్రికెట్ బోర్డు ప్రకటించింది. 15 మంది సభ్యులతో కూడిన ప్రిలిమినరీ స్క్వాడ్ ను సోమవారం (జనవరి 13) అనౌన్స్ చేశారు. టెంబా బవుమా జట్టుకు కెప్టెన్సీ చేయనున్నాడు. పేసర్లు అన్రిచ్ నార్జే, లుంగి ఎన్‌గిడి జట్టులోకి రీ ఎంట్రీ ఇచ్చారు. ఇటీవలే పాకిస్థాన్‌తో వన్డేల్లో అరంగేట్రం చేసిన 19 ఏళ్ళ లెఫ్టార్మ్ పేసర్ క్వేనా మఫాకాకు చోటు దక్కలేదు. ఆల్ రౌండర్ వియాన్ ముల్డర్, ఓపెనర్ టోనీ డి జోర్జి, వికెట్ కీపర్-బ్యాటర్ ర్యాన్ రికిల్టన్ తొలిసారి ఐసీసీ టోర్నీ ఆడనున్నారు.

**దక్షిణాఫ్రికా ఛాంపియన్స్ ట్రోఫీ 2025 షెడ్యూల్**

ఆఫ్ఘనిస్తాన్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌లతో పాటు దక్షిణాఫ్రికా గ్రూప్-బిలో ఉంది. ఫిబ్రవరి 21న ఆఫ్ఘనిస్థాన్‌తో టోర్నీ ప్రారంభిస్తుంది. కరాచీలోని నేషనల్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతుంది. ఫిబ్రవరి 25 న ఆస్ట్రేలియాతో.. మార్చి 1 న ఇంగ్లాండ్ తో మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు సౌతాఫ్రికా పాకిస్థాన్ వేదికగా ట్రై-సిరీస్ ఆడనుంది. ఫిబ్రవరి 10 న న్యూజిలాండ్.. ఫిబ్రవరి 12న పాకిస్తాన్‌లతో తలపడుతుంది. ముక్కోణపు సిరీస్ ఫైనల్ ఫిబ్రవరి 14న జరగనుంది.

**దక్షిణాఫ్రికా ఛాంపియన్స్ ట్రోఫీ 2025 జట్టు:**
టెంబా బావుమా (కెప్టెన్), టోనీ డి జోర్జి, మార్కో జాన్సెన్, హెన్రిచ్ క్లాసెన్, కేశవ్ మహరాజ్, ఐడెన్ మర్క్రామ్, డేవిడ్ మిల్లర్, వియాన్ ముల్డర్, లుంగి ఎన్గిడి, అన్రిచ్ నోర్జే, కగిసో రబడ, ర్యాన్ రికెల్టన్, తబ్రైజ్ షమ్సీ, ట్రిస్టన్ స్టబ్స్, వాండెర్ డస్సెన్

# స్టార్ హీరోయిన్‌కు ఇదే చిట్ట చివరి ఛాన్స్

ఆకాంక్ష పూరి స్టైల్ జర్నీ స్ఫూర్తిదాయకంగా ఉంది







కొన్నేళ్ల పాటు టాలీవుడ్ లో అగ్ర కథానాయికగా కెరీర్ ని సాగించింది పూజా హెగ్డే. టాలీవుడ్ అగ్ర హీరోలందరి సరసనా నటించింది. ప్రభాస్, చరణ్, ఎన్టీఆర్, మహేష్, నాగచైతన్య, అఖిల్ సహా టాప్ హీరోలు అవకాశాలిచ్చి ఎంకరేజ్ చేసారు. అయితే అనూహ్యంగా తన కెరీర్ డౌన్ ఫాల్ మొదలైంది. టాలీవుడ్ లో కొన్ని అవకాశాలు వచ్చినట్టే వచ్చి ముఖం చాటేసాయి. అదే సమయంలో పూజా తన స్టాఫ్ కి జీతభత్యాలు విలాసాల పేరుతో నిర్మాతల నుంచి భారీగా డబ్బు డిమాండ్ చేస్తోందని విమర్శలు వెల్లువెత్తాయి. కారణం ఏదైనా టాలీవుడ్ నుంచి పూజా అనూహ్యంగా ఎగ్జిట్ అయింది. కోలీవుడ్ లోను అగ్ర హీరోలు అవకాశాలిచ్చినా కానీ సరైన విజయం దక్కక రేసులో వెనకబడిపోయింది. ప్రస్తుతం బాలీవుడ్ లో మాత్రమే నటిస్తోంది. అక్కడ కూడా అరకొర అవకాశాలే. రోషన్ ఆండ్రూస్ దర్శకత్వం వహించిన %-%దేవా%-%లో పూజాకు అవకాశం దక్కింది. ఇందులో షాహిద్ కపూర్ లాంటి స్టార్ హీరో సరసన నటించే అవకాశం లభించింది. కానీ ఇది కూడా తనకు అంతగా కలిసిరాదని అర్థమైపోతోంది.ఇందులో షాహిద్ డామినేషన్ ముందు ఏదీ నిలబడటం లేదు. ఇతర నటీనటులు అస్సలు కనిపించడం లేదు. అతడు రౌడీ పోలీస్ పాత్రలో ఇరగదీస్తున్నాడు. షాహిద్ గెటప్, డ్యాన్సులు, యాక్షన్, మాసిజం ప్రతిదీ విజువల్ గా హైలైట్ కావడంతో పూజా హెగ్డే అంతగా హైలైట్ కాలేదు. టోన్ డౌన్ గా చూపించడం చూస్తుంటే, ఈసారి కూడా తనకు గుర్తింపు దక్కడం కష్టమనే తేలిపోయింది. ఇటీవల భాసద్ మచ్చా అనే పాటను విడుదల చేశారు. దీనిలో షాహిద్ ఎనర్జిటిక్ స్టెప్పుల ముందు ఇంకేదీ నిలబడలేదు. అతడు బేసిగ్గానే అద్భుతమైన డ్యాన్సర్ కావడంతో ఇతర పాత్రలు హైలైట్ గా కనిపించడం లేదు. పూజా పాత్రను పూర్తిగా హైడ్ చేసినట్టుగా కనిపిస్తోంది. భారీ యాక్షన్ చిత్రం దేవా విజయం సాధిస్తే, అది పూజాకు మరో అవకాశం ఇస్తుంది. లేదంటే ఇదే చిట్టిచివరి అవకాశంగా భావించాల్సి ఉంటుంది.

ఆకాంక్ష పూరి స్టైల్ జర్నీ స్ఫూర్తిదాయకంగా ఉంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com